




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03

BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)

మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం

చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...

Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 30 | ది. 30-4-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 30 | Date : 30-4-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# అహం వద్దు.. భేషజాలకు పోవద్దు

- ప్రతీ బూత్ పరిధిలో గతానికి మించి ఓట్లు రావాలి
- చేసిన అభివృద్ధి చెబుదాం... తెచ్చిన మార్పు చెబుదాం... పడిన కష్టం చెబుదాం
- లోకేష్... శభాష్
- పర్మిషన్లతో కాదు... పనితోనే పదవులు
- సీనియార్టీ... సిన్సియార్టీ... సోషల్ రీ-ఇంజనీరింగ్ తో కమిటీ కూర్పు
- 2024కు ముందు జరిగిన ప్రతీ ఘటన గుర్తుంది... మనం చేసిన ప్రతీ పోరాటం గుర్తుంది
- గూగులే కాదు... స్వాతంత్ర్యం తెచ్చామని కూడా గొడ్డలి పార్టీ చెబుతుంది
- టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు






**అమరావతి, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో గతానికి మించి కూటమి పార్టీలకు ఓట్లు రావాలని టీడీపీ కొత్త కార్యవర్గానికి, నేతలకు, కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలని లీడర్లు, కేడర్ కు టార్గెట్ ఫిక్స్ చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పాత-కొత్త కలయికతో టీడీపీ అధినాయకత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. పార్టీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో చంద్రబాబు, లోకేష్ చోటు కల్పించారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని నిజం చేస్తూ పని చేసిన వారికే కమిటీల్లో పెద్ద పీట వేశారు. సీనియర్ల సారథ్యం... జూనియర్ల దూకుడును సమపాళ్లలో కలుపుతూ కమిటీల నియామకాన్ని చేపట్టారు. గతంలో సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా పనిచేసిన వారికి కమిటీలో చోటు కల్పించారు. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్నప్పుడు... లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కమిటీల్లోనూ యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి వారు కీలక బాధ్యతలు చేపట్టారు. కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ హైలెట్ గా నిలిచారు. పార్టీలో కొత్తగా కొలువు తీరిన కార్యవర్గానికి.. నేతలకు, కేడర్ కు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ..."మరో 3 ఏళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకే కూటమికి ప్రజలు ఓట్లేశారు. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలి... అప్పుడే బాగా పని చేసినట్టు. ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలి. పార్టీ ప్రతిష్ట పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలి. పార్టీ శాశ్వతంగా ఉండాలి.. తెలుగుదేశం బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని.. ఇస్తోన్న సంక్షేమాన్ని... తెచ్చిన మార్పును... పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదాం. ప్రతిదీ నిష్టతో.. మనస్సుతో.. భవిష్యత్తు కోసం పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలు వన్ సైడ్ గా ఉంటాయి."అని చంద్రబాబు చెప్పారు.

**తలవంచని... మీసం మేలేసే కేడర్ టీడీపీ సొంతం...** "ఎన్నో వడపోతలు, లెక్కలు, ఈక్వేషన్లతో కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్లను గౌరవిస్తూ... కొత్తవారికి అవకాశాలు ఇస్తూ.. కష్టపడిన వారికి చోటిస్తూ కమిటీలను ఏర్పాటు చేశాం. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారు.. ఎవ్వరికీ తలవంచరు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. కార్యకర్తే అధినేత అనేది నినాదంగా కాదు... విధానంగా మార్చుకున్నాం. మండల పార్టీ అధ్యక్షురాలికి.. క్లస్టర్ ఇన్ఛార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. మహిళలకు ఎక్కువగా అవకాశాలిచ్చాం. మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతిచ్చాం. చదువుకున్న వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించాం. రామ్మోహన్నాయుడు, శబరి, రాజేష్ వంటి వారిని జాతీయ ఉపాధ్యక్షులుగా చేసుకున్నాం. సినీయార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ వంటి కసరత్తు చేసి కమిటీ కూర్పు చేపట్టాం. ప్రతిపక్షంలో లోకేష్ చాలా కీలక పాత్ర పోషించారు. కేడర్ ను నిరంతరం మోటివేట్ చేశారు. అధికారంలోకి వచ్చాక.. పార్టీని గేరప్ చేశారు. ట్రైనింగ్ క్లాసులు మొదలుకుని... కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను లోకేష్ సమర్థవంతంగా నిర్వహించారు. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు లోకేష్ కృషి చేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఏపీకి వచ్చాయంటే కారణం లోకేషే. లోకేష్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాం. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదు.. అత్యున్నత బాధ్యత. అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహించాలి. 2024కు ముందున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసు. నాకు ప్రతి ఘటనా... ప్రతి ఒక్కరి పోరాటం నాకు గుర్తుంది. కార్యకర్తలు పడ్డ కష్టాలు నాకు గుర్తున్నాయి."అని సీఎం చెప్పారు.

**గాడిన పెడుతున్నాం... లక్ష్యాలను చేరుకుంటున్నాం..** "వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సాయంతో గట్టెక్కిస్తున్నాం. ఒక్కొక్కడుగు వేస్తున్నాం... వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్దరించాం. అప్పులను రీ-షెడ్యూల్ చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం.

## డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

- శరవేగంగా డ్రోన్ సిటీ మొదటి దశ పనులు
- శాటిలైట్ సమాచారం వినియోగించుకునేలా కార్యాచరణ
- ఆర్టీజీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



**అమరావతి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ప్రభుత్వ శాఖలు అందిస్తున్న అన్ని సేవలు ఈ ఏడాది డిసెంబర్ నాటికల్లా ఆన్‌లైన్‌లో అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలు తీసుకు వస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని ఉండదని చెప్పారు. ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 లక్షల మంది 1.78 కోట్ల సేవలు పొందారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సీఎం కు తెలిపారు. ఇప్పటి వరకూ 24 లక్షల మందికి పైగా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఎలా పొందాలో అవగాహన కల్పించామని చెప్పారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ఫేజ్ 1 అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని... ఇప్పటికే ప్లాంట్లు నెలకొల్పేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారయ్యిందని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం... ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**సీసీ కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు..** దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమేరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు... మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు. అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను వినియోగించు కునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారుకు సీఎం నిర్దేశించారు. శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్ కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఇటీవల తిరుమల-తిరుపతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని... అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

## రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వినూత్న పథకం

- రోగాల ముందస్తు నివారణ లక్ష్యంగా ఒక్కొక్కరికి 47 రకాల పరీక్షలు
- ముఖ్యమంత్రి హామీ అమలు దిశగా నిర్ణయం
- పథకాన్ని ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల ద్వారా సాలీనా రూ.162.72 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికీ 47 రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఆమోదం తెలిపారు. ఎన్‌సిడి సర్వేలో... వివిధ జబ్బులపాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితో పాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56 లక్షల 40 వేల మందికి ఒక్కొక్కరికీ 47 రకాల పరీక్షలు చేస్తారు. జబ్బులకు గురైన వారికి చికిత్స అందిస్తున్న ప్రస్తుత విధానానికి భిన్నంగా...పౌరుల ప్రస్తుత సమగ్ర ఆరోగ్య పరిస్థితిని వివిధ పరీక్షల ద్వారా మదింపు చేసి తద్వారా రోగాలను నివారించే దిశగా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ఈమేరకు విస్తృత చర్చలనంతరం 104 వాహనాల ద్వారా అమలుకానున్న పౌరుల ఆరోగ్య తనిఖీ(సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్) పథకానికి మంత్రి ఆమోదం తెలిపారు.

**కొత్త పుంతలు తొక్కనున్న 104 సేవలు..** ఇప్పటి వరకు 104 సంచార వైద్య వాహనాల ద్వారా గ్రామ స్థాయిలో 15 రోజులకోసారి 6 రకాల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి. అవి...ర్యాండమ్ బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు ర్యాపిడ్ డయోగ్నాస్టిక్ టెస్ట్, యూరిన్ అల్బుమిన్ మరియు గర్భధారణ నిర్ధారణకు మూత్ర పరీక్ష. ఇవి కూడా ఎక్కువ భాగం అంతగా ఖచ్చితమైన ఫలితాలివ్వని ర్యాపిడ్ కిట్స్ ద్వారా జరుగుతున్నాయి. దీంతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీ కావడంలేదు.

## రబీ కోతల కీలక దశలో డీజిల్ సరఫరాపై అలర్ట్

- 9 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్



**అమరావతి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రబీ సీజన్ వరి పంట కోతలు, డీజిల్ సరఫరా, వాతావరణ పరిస్థితులపై 9 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం వరి కోతలు అత్యంత కీలక దశలో కొనసాగుతున్న నేపథ్యంలో కంబైన్ హార్వెస్టర్లకు డీజిల్ సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా నిరంతరంగా కొనసాగించాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల వారీగా సమీక్షించినప్పుడు ఉభయ గోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో కోతలు పెద్ద ఎత్తున జరుగుతున్నందున డీజిల్ అవసరం అధికంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా కాకినాడ జిల్లాలో అత్యధిక డిమాండ్ ఉన్నందున అదనపు ట్యాంకర్ల ద్వారా సరఫరా పెంచాలని సూచించారు. మరోవైపు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కోతలు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో పెట్రోల్ బంకుల వద్ద క్యూలు పెరగడం, ట్యాంకర్ల సరఫరా ఆలస్యం, జిల్లాల మధ్య హార్వెస్టర్ల మార్పిడి వల్ల అకస్మాత్తుగా డీజిల్ డిమాండ్ పెరుగుతున్నట్లు గుర్తించామని మంత్రి చెప్పారు. ఈ పరిస్థితుల్లో అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలకు అదనపు ట్యాంకర్లను పంపించడం, ముఖ్యమైన పెట్రోల్ బంకుల్లో ముందస్తు నిల్వలు ఏర్పాటు చేయడం, హార్వెస్టర్లకు ప్రత్యేక క్యూ , టోకెన్ వ్యవస్థ అమలు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ డీజిల్ సరఫరా కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదే సమయంలో వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటు చేసుకుని వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు.


పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి ఎల్. స్వర్ణలత
అదనపు సంచాలకులు(FAC)



శ్రీ బి. పూర్ణచంద్రరావు
ఉప సంచాలకులు



శ్రీ వి. హరిబాబు
జూనియర్ అసిస్టెంట్

ది. 30-04-2026 (గురువారం) ఉద్యోగ విరమణ చేయు శుభ సందర్భంగా

హార్థిక శుభాకాంక్షలు

సమాచార పౌర సంబంధాల శాఖ
ఆంధ్ర ప్రదేశ్

పదవీ విరమణ శుభాకాంక్షలు

సమాచార పౌర సంబంధాల శాఖలో
05-06-1995 తేదిన ఏలూరు డి.పి.ఆర్.ఓ
కార్యాలయంలో ఉద్యోగ భాధ్యతలు చేపట్టి
09-06-1997 నుండి నేటివరకు విజయవాడలో
పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది
ముఖ్యంగా మీడియా ప్రతినిధుల మన్ననలు,
ఆప్యాయత, అనురాగాలను పొంది
నేడు పదవీ విరమణ చేస్తున్న.........



శ్రీ వేమూరి ప్రసాద్ గారికి
పదవీ విరమణ శుభాకాంక్షలు



-అధికారులు మరియు సిబ్బంది

# కలానికి కత్తిపోటు

- భయబ్రాంతుల్లో జర్నలిస్టులు
- నాలుగో స్తంభానికి రక్షణ లేకపోతే ఎలా?
- ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వివేకానంద యాదవ్



**పులివెందుల,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా పలమనేరు మండలం వి కోటకు చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటన పై సమాజంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ముఖ్యంగా జర్నలిస్టుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వై విఎకానంద రెడ్డి యాదవ్ ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కలాన్ని ఆయుధంగా ఉపయోగించి సమాజంలోని అన్యాయాలను వెలికి తీసే జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు, ప్రజాస్వామ్యానికి గుండెకోత" అని అన్నారు. పలమనేరు మండలం వి కోట ఘటనలో నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు భయాందోళనలకు గురయ్యే పరిస్థితి ఏర్పడటం విచారకరమని పేర్కొన్నారు. నాలుగో స్తంభంగా భావించే మీడియాకు సరైన రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వివేక్ స్పష్టం చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

- వినియోగించుకోవాలని విజ్ఞప్తి
- కేపిఆర్ కన్వర్షన్ అధినేత
- కే శ్రీరామచంద్రమూర్తి( గణపతి)




**విస్సన్నపేట,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కేపిఆర్ కన్వర్షన్ నందు వాసవి క్లబ్ కేపిఆర్ కన్వెన్షన్ శ్రీనివాస పిజియో కేర్ క్లినిక్ సంయుక్త సారధ్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఈనెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు కేపీఆర్ కన్వర్షన్ అధినేత కే రామచంద్రమూర్తి తెలియజశారు. హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి సలహాలు మందులు శ్రీకర హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచితంగా అందిస్తారని ఆయన తెలియజేశారు.

# శుభాకాంక్షలు తెలిపిన వైసిపి పెద్దలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** స్థానిక పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు దంపతుల పెళ్లిరోజు వేడుకలను వైసీపీ పెద్దలు ఘనంగా నిర్వహించారు. లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి లాయర్ ప్రకాష్, గొర్రె లాజర్, పి లక్ష్మయ్య ఎం జయరాజు, పిల్లి రాజేష్, సాదుపాటీ కోటేశ్వరావు ఏ లాలయ్య, దస్తగిరి,విక్రం బాజీ రామవరపు శ్రీను, ఆలీ సుబ్బారావు సునీల్, కలిశా గంజినబోయిన సీతారామయ్య, సానశీ సతీష్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుత పూలదండలతో సత్కరించి పెద్దలు దీవించగా పిన్నలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ దినోత్సవ ఉత్సవ మహోత్సవ సంబరాలలో భాగంగా భారీ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం పలు రకాల శీతల పానీయాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాబోయే కాలంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నుండి అత్యంత స్థాయి పదవులు ప్రజాక్షేత్రంలో పోటీ చేసి ప్రజల ఆశీస్సులతో జన రంజక పాలన నిర్వహించాలని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి 5వ వర్ధంతి



**అమలాపురం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** అమలాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కుడుపూడి చిట్టబ్బాయి 5వ వర్ధంతి సందర్భంగా గుర్రాల స్టాండ్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వైసీపీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్య నారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్,అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, చిట్టబ్బాయి కుటుంబ సభ్యులు కుడుపూడి భరత భూషణ్. కుడిపూడి సత్య శైలజ. చిట్టబ్బాయి భార్య అరుణ కుమారి అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్,పి గన్నవరం నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జి గన్నవరపు శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జడ్పిటిసి పందిరి శ్రీహరి, వైసీపీ నాయకులు సంసాని బుల్లి,పీకే రావు, మట్టపర్తి నాగేంద్ర , చిట్టూరి పెదబాబు,దొమ్మేటి రాము, గోవ్వాల రాజేష్, కేతా భాను తేజ ,గుత్తుల ప్రసాద్ షేక్ ఖాదర్ , అడపా బాబులు, వనం చంద్రశేఖర్ , ఊటుకూరు సుబ్రమణ్యం, కొనుకు బాపూజీ , ఇళ్ల శేషారావు,విత్తనాల ఇంద్రశేఖర్, నక్కా చంద్రశేఖర్,నాయకులు, కార్యకర్తలు. చిట్టబ్బాయి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో అలసత్వం వద్దు - ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** నేరాల నియంత్రణ, మహిళా భద్రతపై అలసత్వం వద్దని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అధ్యక్షతన బుధవారం జిల్లా నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ప్రాపర్టీ నేరాలు, మహిళలు,చిన్నారులపై జరిగే నేరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులను సమగ్రంగా సమీక్షించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్దిష్ట కాలపరిమితిలో చార్జి షీట్లు దాఖలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. మహిళలు చిన్నారులపై నేరాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, అలాంటి కేసులను సున్నితంగా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వారెంట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు పురోగతిని సమీక్షించి, ఈ విషయంలో పనితీరును మెరుగుపరచాలని పేర్కొన్నారు. అదేవిధంగా హిస్టరీ షీటర్లు, అలవాటు పడిన నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని, వాహన తనిఖీలు, నైట్ పెట్రోలింగ్ , కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు. పోలీసు ఆన్లైన్ అప్లికేషన్స్ ఉపయోగించడం ద్వారా స్మార్టు పోలీసింగ్ లో జిల్లా ముందుండాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ,దర్యాపులో ఎలాంటి అలసత్వం వహించరాదని ఎస్పీ స్టేషన్ ఎస్ఎచ్ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్,ఎస్బీ డిఎస్పీ కెవివి. సత్యనారాయణ, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు,అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరగా కేసుల పరిష్కారంలో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

# బాప్టిస్ట్ చర్చ్ విద్యార్థులకు బైబిల్ క్లాసులు





**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** సేవా కార్యక్రమాలతో పాటుగా సమాజం పట్ల, దేవుని పట్ల పిల్లలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాప్టిస్ట్ చర్చ్ కాకినాడ బ్యాంక్ పేట సంఘం క్రైస్తవ పెద్దల మన్ననలు అందుకుంటోంది. వేసవి సెలవులు సందర్భంగా కాకినాడ బ్యాంక్ పేట బాప్టిస్ట్ చర్చిలో మున్నెన్నడూ జరగని విధంగా ఈ ఏడాది సరికొత్తగా చర్చ్ బ్యాంక్ పేట సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం(విరామ బైబిల్ పాఠశాల) నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ బైబిల్ క్లాసులకు పెద్దఎత్తున విద్యార్థిని, విద్యార్థులు హాజరై బైబిలుపై పూర్తి అవగాహన కల్పించుకోవడంలో భాగంగా ప్రత్యేక శిక్షణ పొందారు. చర్చ్ దైవజనులు పలివెల శేఖర్ బాబు, చిల్డ్రన్ మిషనరీ జి జయదీప్ కుమార్ వారి బృందం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దేశం పట్ల భక్తి శ్రద్ధలతో పాటు సహా పౌరులతో ప్రేమ, సహనం, దయ, దాతృత్వం కలిగి ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రత్యేక గీతాలను నేర్పించారు. పప్పెట్ షో ద్వారా ప్రదర్శించిన నీతి బోధలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాప్టిస్ట్ చర్చ్ బ్యాంక్ పేట సంఘం కార్యదర్శి జేసుదాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల నుంచి పెద్దల వరకూ దైవ కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఏసుక్రీస్తు ప్రభువు పట్ల అవగాహన కల్పించడమే తన ప్రధాన ఉద్దేశమన్నారు. ఆఖరి రోజైన బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో చర్చ్ పరిసర ప్రాంతాలలో బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో విద్యార్థులు శాంతి ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాకాలను చేత పట్టి విద్యార్థులు నిర్వహించిన ఈ ర్యాలీ దేశ భక్తిని చాటి చెప్పింది. ఈ ర్యాలీని పలివెల శేఖర్ బాబు, చిల్డ్రన్ మిషనరీ జయదీప్ కుమార్, చర్చ్ కార్యదర్శి డి జేసుదాసు తదితర చర్చ్ పెద్దలు నడిపించారు. ఈ శిక్షణా తరగతుల్లో సంఘం అధ్యక్షులు ముప్పిడి రాజ్ కుమార్, పెద్దలు పి జార్జ్ ముల్లర్, ఎన్ఎన్ఎస్ కుమార్ పాండే, డోకుబుర్ర గాంధీజీ, కొల్లాడి డేవిడ్ రాజు, పలివెల రాజు, తొమ్మండ్ర నవీన్ కుమార్, కనికెళ్ళ ప్రసన్నకుమార్, సండే స్కూల్ సూపరింటెండెంట్ ఆర్జేడీ రాజు తదితర పెద్దలు, టీచర్స్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా దంతులూరి వెంకటపతి రాజు పదవి విరమణ



**కిర్లంపూడి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన దంతులూరి వెంకటపతి రాజు పదవి విరమణ సందర్భంగా బుధవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. సన్మానానికి ముందుగా తోటి ఉపాధ్యాయులు, బంధువులు,కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన దంతులూరి వెంకటపతి రాజు గత 36 సంవత్సరాల పాటు కాకినాడ జిల్లాలో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని, ప్రతి విద్యార్థితోను స్నేహితుడు వలె వ్యవహరించారని తెలిపారు. అనంతరం పదవి విరమణ చేయుచున్న ఉపాధ్యాయుడు వెంకటపతి రాజు, అన్నపూర్ణ దంపతులను కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత దంతులూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ తాను ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో జన్మించానని మొదటగా ప్రాథమిక విద్యభ్యాసం కోలంక గ్రామంలో అనంతరం హై స్కూల్, ఇంటర్,డిగ్రీ చదువులు కాకినాడలోను,బీఈడీ మచిలీపట్నం కళాశాలలో జరిగిందన్నారు. 1989 సెప్టెంబర్ నెలలో మొదటిగా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగంలో చేరి అనంతరం ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ,ఉత్తరకంచి, ఏలేశ్వరం మండలం ఎర్రవరం,పెదపూడి మండలం రామేశ్వరం, ప్రత్తిపాడు మండలం ధర్మవరం పాఠశాలలో పనిచేసి చివరగా పదోన్నతి పై కిర్లంపూడి మండలం గద్దనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు సంవత్సరాలు ఆరు మాసాలు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఇదే పాఠశాలలో పదవి విరమణ పొందడం చాలా అదృష్టంగా భావిస్తూ తనకు సహకరించిన గ్రామస్తులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి.జోసఫ్, దంతులూరి వెంకట సత్య రామరాజు, ఉపాధ్యాయులు, బంధువులు, గ్రామస్తులు,విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కార్యదర్శి ఏ.వి. రాజమౌళి తండ్రి అడుసుమల్లి రామబ్రహ్మం జన్మదినోత్సవం

**గన్నవరం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యదర్శిగా ఉన్న ఏ.వి. రాజమౌళి తండ్రి అడుసుమల్లి రామబ్రహ్మం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో బుధవారం నాడు ఘనంగా ఉంగుటూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి ఎంతోమంది హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం అత్కూరు గ్రామానికి చెందిన ఏ.వి. రాజమౌళి ఐఏఎస్ తండ్రిగారైన రామబ్రహ్మం జన్మదినోత్సవాన్ని స్పందన మానసిక వికాస కేంద్రంలో జరపడం ఎంతో గౌరవకరమని ఆయన తెలిపారు. రామబ్రహ్మం మంచితనం, మానవత్వం, సేవాభావం కలిగిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని,అలాంటి గొప్ప వ్యక్తిత్వాన్ని వలనే సమాజానికి గొప్ప అధికారిని అందించిన వారి తల్లిదండ్రులు నిజంగా ఆదర్శప్రాయులని వెంకట్ ప్రశంసించారు. మంచి విలువలు, సంస్కారం, సేవాస్ఫూర్తిని తమ కుటుంబంలో నాటిన తల్లిదండ్రుల పెంపకం వలననే భారతదేశం లోనే గొప్ప గుర్తింపు పొందిన ఐ.ఏ.ఎస్ గా రాజమౌళి ప్రత్యేక స్థానం సంపాదించుకోవడమే కాకుండా కుటుంబ సభ్యులంతా అత్యున్నతమైన స్థానంలో ఉండి ప్రజలకు మంచి సేవలను అందిస్తున్నారని వెంకట్ పేర్కొన్నారు. గన్నవరం ప్రాంతంలో గత దశాబ్దం కాలంగా మానసిక దివ్యాంగుల కోసం స్పందన మానసిక వికాస కేంద్రం ద్వారా ఉచితంగా విద్య, వైద్యం, రవాణా, భోజన సౌకర్యాలు అందిస్తున్నామని వెంకట్ తెలిపారు. దివ్యాంగులు స్వయం సమృద్ధిగా నిలబడేందుకు కంప్యూటర్ శిక్షణ, వృత్తి విద్య (వొకేషనల్



ఎడ్యుకేషన్)లో భాగంగా వివిధ ఆర్టికల్స్ తయారీపై శిక్షణ అందిస్తున్నామని,మా సంస్థలో చదువుకున్న విద్యార్థులు టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందారని, అవసరమైన వారికి వైద్య చికిత్సలతో పాటుగా ఆపరేషన్లు కూడా చేయించడం జరిగిందని వెంకట్ పేర్కొన్నారు. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎన్నో ఒడిదుడుకులతో దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తూ ఎన్నో సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం స్థలం కేటాయింపుతో పాటుగా మౌలిక వసతులకు సహకారం అందిస్తే మానసిక దివ్యాంగులకు వసతి గృహం ఏర్పాటు చేసి మరిన్ని సేవలను విస్తరించగలమని వెంకట్ తెలిపారు. ఏ.వి. రాజమౌళి కి, ఆర్నేపల్లి సింహాచలం కి సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాలలకు పుస్తకాలు,మిఠాయిలు, మహిళలకు మొక్కలు పంచిపెట్టారు. సంస్థ సభ్యులు స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరులో నూతన కళ్యాణమంటపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పెడన మండలం చెన్నూరు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా బుధవారం నూతన కళ్యాణ మండపాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అర్జా నగేష్ యర్రంశెట్టి దేవేంద్ర ప్రసాద్ పంద్రాజు హరిబాబు పంద్రాజు లక్ష్మణ శీరం ప్రసాద్ కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడిగా సానా సతీష్ ప్రమాణం



**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జాతీయ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో మంత్రి నారా లోకేష్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (వర్కింగ్ ప్రెసిడెంట్గా) బాధ్యతలు స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు,నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ప్రమాణ స్వీకారం చేయడం పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభిప్రాయపడ్డారు. అలాగే జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో మరింత కృషి చేస్తానని, నాయకత్వం సూచించిన దిశానిర్దేశాలను పాటిస్తూ ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

# సుందరేశ్వర అయ్యప్ప సేవలో మాతా కుటుంబం

- భారీ ఎత్తున మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ



**పెడన,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పెడన మండలం నేలకొండపల్లిలో బుధవారం నాడు జరిగిన శ్రీ సుందరేశ్వర స్వామి అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పెనుమల్లి గ్రామానికి చెందిన మాతా కుటుంబం మజ్జిగ భారీ ఎత్తున పంపిణీపంపిణీ చేసింది. ఆర్య వైశ్య ప్రముఖులు మాత నాగేశ్వరరావు వెంకటరత్నం కుమారుడు సుబ్బారావు రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు దిలీప్ ఆధ్వర్యంలో విజయ కంపెనీకి చెందిన మజ్జిగ ప్యాకెట్లను వేలాది మంది భక్తులకు పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సేవలకు ముందు నిలిచే మాతా సుబ్బారావు కుటుంబం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసింది. మండుటెండలో దాహార్తిని తీర్చిన మాతా కుటుంబాన్ని పలువురు ప్రశంసించారు. ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రంలో మాత కుటుంబ సభ్యులందరూ కూడా పాల్గొని భక్తులకు సేవలు అందించారు.


# ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి ఒక్కరికి తప్పనిసరి వైద్య పరీక్షలు

- రేమల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ధృడశంకల్పంతో పనిచేస్తున్న శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజలందరికి పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, బ్లడ్ టెస్టులు చేయించి, అవసరమైనవారికి వైద్యసహాయం అందిచమన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాపులపాడు మండల రేమల్లె గ్రామంలో ఉచిత స్క్రీనింగ్, బ్లడ్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్,ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ కలపాల కుమార్,మండల కార్యనిర్వహణ కార్యదర్శి కొనకాల దుర్గారావు,నాయకులు కలపాల రాధాకృష్ణ , దోనవల్లి వెంకటేశ్వరరావు, గుడివాడ విజయ ఆనంద్,కంభంపాటి మోహనరావు, వడ్లపట్ల సాంబశివరావు,చల్లగుల్ల సత్యనారాయణ, డాక్టర్లు, ఆశ వర్కర్లు తదితరలు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ తరగతులు



**తిరువూరు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** జనవిజ్ఞానవేదిక తిరువూరు ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత వేసవి శిక్షణా తరగతులు..5వ రోజు విద్యార్థులకు నిత్య జీవితంలో వివిధ సందర్భాలలో ఎదురయ్యే పరిస్థితులను తీసుకొని వాటిని ఆంగ్లంలో ఏ విధంగా ఉపయోగించాలి,ఆంగ్లంలో మాట్లాడేటప్పుడు సహజంగా చేసే కొన్ని పొరపాట్లు మొదలైన వాటి గురించి ఆంగ్ల ఉపాధ్యాయుడు, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి యం.రాంప్రదీప్ వివరించారు. గత 5 రోజులుగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులలో వివిధ కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగపడే లాజికల్ మ్యాథ్స్,సైన్స్ ప్రయోగాలు,రూబిక్ క్యూబ్ ని వేగంగా అమర్చడం,కథలు చెప్పడం,మ్యాజిక్ వెనుక ఉన్న లాజిక్ వంటి విషయాలను నేర్పించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమాన్ని జనవిజ్ఞానవేదిక నాయకులు యల్.గంగాధర్, యం.హరికృష్ణ, పి.శీనయ్య,యం.సుధాకర్,కె.పాపారావు, యస్.జగన్మోహనారావు,విజయకుమార్,బి.సైదులు,బి.నర్సింహారావు,వ ారయ్య తదితరులు పర్యవేక్షిస్తున్నారు

# పల్లె పల్లెకు బీసీ వాదం.

**బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం - భేరి రామచంద్ర యాదవ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 :**(వార్తా ప్రభ ప్రతినిధి)పల్లె పల్లెకు బీసీ వాదం.. బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ లో ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు

**ఘనంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ఆత్మీయ సమావేశం**




**న్యూ ఢిల్లీ,** ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు ఈ ఏడాది హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలిపారు. బుధవారం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మే నెలలో హైదరాబాద్ లో అత్యంత వైభవంగా జరగనున్న పురస్కారాల ప్రదానోత్సవము నేపథ్యంలో ఈ ఆత్మీయ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంక్షేమంతో పాటు వృత్తిపరమైన గౌరవం అందించాలనే సదుద్దేశంతో గత మూడేళ్లుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా పురస్కారాలు అందించామన్నారు. అలాగే ఈ ఏడాది కూడా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఉత్తమ జర్నలిస్టులకు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా పురస్కారాలు అందించాలని ఆశపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం జర్నలిస్టు చరిత్రలో మరో మైలురాయి గా నిలిచిపోయేలా నిర్వహించాలని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలిసారి హైదరాబాద్ లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఖచ్చితంగా విజయవంతం అవుతుందనే ధీమా వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల నుండి జర్నలిస్టులను వేలాదిగా తరలివచ్చేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆహ్వానిస్తామన్నారు. అలాగే అద్భుతమైన ఏర్పాట్లు చేసి జర్నలిస్టులకు పండగ వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మేనం శ్యామ్, నిర్మల, గడ్డం సత్యనారాయణ, గిలగత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, కోల ప్రవీణ్, మల్లేష్, మహేష్ గాడ్సే, శ్రీకాంత్, పవన్, భాస్కర్ యాదవ్ తదితరులు హాజరైయ్యారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల, ఏప్రిల్ 29,:**(వార్తా ప్రభ ప్రతినిధి)నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# సీనియర్ అసిస్టెంట్... యాదగిరి సార్ సేవలు మరువలేం.

● దివ్యాంగులకు... ఆయన చేసిన సేవలు అమోఘం ● కలెక్టరేట్లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం ● తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ.

**జవహర్ నగర్ ఏప్రిల్ 29: (వార్తాప్రభ)**జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఆముదాల యాదగిరి సేవలు మరువలేమని దివ్యాంగులకు ఆయన చేసిన సేవలు అమోఘమని తెలంగాణ వికలాంగుల హక్కుల జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్లోని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆముదాల యాదగిరి బుధవారం పదవి విరమణ చేయుచున్న సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో యాదగిరి కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ పేదల మనిషి దివ్యాంగులకు ప్రతి నిమిషం అన్ని విషయాలలో సహాయం చేసే గుణం ఉన్నటువంటి యాదగిరి సార్ డిపార్ట్మెంట్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి దివ్యాంగులకు సహాయం చేయడం ఆయన నైజం అన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు పదవి విరమణ చేయడం బాధాకరంగా ఉన్నా ఉద్యోగి తన బాధ్యతలు పరంగా పదవి విరమణ అనేది సహజమేనన్నారు. ఆముదాల యాదగిరి దివ్యాంగులకు జిల్లా కలెక్టరేట్లో చేసిన సహాయ సహకారాలు మరువలేమన్నారు. ఆయన పదవి విరమణ తర్వాత కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ దివ్యాంగుల తరఫున కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆముదాల యాదగిరికి శాలువా కప్పి ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, వికలాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దారి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన!!

● భక్తి శ్రద్ధల మధ్య మహోత్సవంలో ప్రజల ఉత్సాహం
● ప్రాంత ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం అంతర్గాం మండల పరిధిలోని నూతన దారి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన దారి మైసమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి శ్రద్ధల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రాంత ప్రజలందరికీ దారి మైసమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఆయన మాటల్లో ప్రజల పట్ల ఉన్న ఆప్యాయత, ఆధ్యాత్మికత పట్ల ఉన్న గౌరవం ప్రతిఫలించింది. ప్రజలతో కలిసి పూజల్లో పాల్గొనడం ద్వారా ఆయన సమాజానికి దగ్గరగా ఉన్న నాయకుడిగా మరోసారి నిరూపించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల హర్షధ్వానాలు, మంత్రోచ్ఛారణలు, మంగళహారతులు ఒక పవిత్రమైన వాతావరణాన్ని సృష్టించాయి. ఈ మహోత్సవం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచి, ఆధ్యాత్మికతతో కూడిన సామాజిక ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29: (వార్తాప్రభ):** సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా సైబర్ క్రైమ్ పై ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంక్, ఇతర సంస్థల నుంచి ఫోన్ చేస్తున్నామని, ఓటీపీ, ఇతర వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏపీకే ఫైల్స్ ఫోన్ కు పంపి హ్యాకింగ్ చేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, బాలల హెల్ప్ లైన్ 1098, 112, ఇతర సహాయం అందించే అన్ని హెల్ప్ లైన్ నంబర్లు ప్రతి ఒక్కరూ తమ ఫోన్ లో సేవ్ చేసుకోవాలని సూచించారు. బాలికలు, కిశోర బాలికలు, యువతులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే సంబంధిత హెల్ప్ లైన్ లో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. డ్రాప్ ఔట్ కావద్దని స్పష్టం చేశారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడిగుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, దానికి సంబంధించిన కార్డులో నమోదు చేస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.శారీరక, మానసిక ఇతర ఎదుగుదల లోపించిన పిల్లలను ఆర్ బీ ఎస్ కే వాహనాల ద్వారా వేములవాడలోని డీఈఐసీ హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. జిల్లాలో ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఎలాంటి గుర్తింపు లేని వారు ఫోన్ చేసి ఓటీ పీ, ఇతర వివరాలు చెప్పమంటే స్పందించవద్దని తెలిపారు. క్రెడిట్, డెబిట్ కార్డు యాక్టివేషన్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ నుంచి చేస్తున్నామని ఫోన్లో అడిగే వారికి స్పందించవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు డిజిటల్ అరెస్ట్ కాలేదని స్పష్టం చేశారు. అలాగే జనగణన కోసం ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగులు వస్తారని, వారి గుర్తింపు కార్డు, వివరాలు తెలుసుకున్న తరువాత అందరూ తమ వివరాలు వెల్లడించాలని తెలిపారు. మహిళలు, యువతల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు. కొందరు వ్యక్తులు మహిళలు, యువతుల ఫొటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడే అప్పుడు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా అకౌంట్ ప్రైవేట్ అని పెట్టాలని, పబ్లిక్ అని పెట్టవద్దని తెలిపారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వెళ్లడంతో నాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వెళ్లడంతో మృతి చెందాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు అయిన రోడ్ సేఫ్టీ కమిటీ బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, వేసవి నేపథ్యంలో ఎండలో తిరగవద్దని సూచించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ గన్నారం వసంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29:- (వార్తాప్రభ):** జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్‌తో కలిసి రోడ్డు భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గత సమావేశంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కు సూచించిన పనుల పురోగతిని వివరంగా ఆరా తీశారు. ముఖ్యంగా నేషనల్ హైవే--65 పై సరైన నిర్వహణ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.యూ-టర్న్‌ల వద్ద అవసరమైన భద్రతా చర్యలు, సరిపడా లైటింగ్, ఎలిమినేషన్, రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

# కేవైసీని చేయించుకోండి

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్**



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ ఖాతాదారులరా తెలంగాణ గ్రామీణ బ్యాంక్, సుజాతానగర్ శాఖ లో ఖాతా కలిగి 10 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఖాతాకు కే వై సి (అప్డేట్ ) తప్పనిసరిగా చేయించుకోవాలి సుజాతనగర్ బ్రాంచ్ మేనేజర్ జి.నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేనిపక్షంలో మీ ఖాతా హోల్డ్ (హోల్డ్ ) లోకి వెళ్లే అవకాశం ఉందని?కాబట్టి, మీరు మీ ఆధార్ కార్డు జిరాక్స్, పాన్ కార్డు జిరాక్స్ మరియు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని శాఖను సంప్రదించగలరాని తెలిపారు

**ముఖ్య గమనిక** తెలంగాణ గ్రామీణ బ్యాంక్, సుజాతానగర్ బ్రాంచ్.ఎవరికి: 10 ఏళ్లు పైబడిన పాత ఖాతాదారులకు కావలసినది ఆధార్ కార్డు, పాన్ కార్డు (జిరాక్స్ ప్రతులు) మరియు ఫోటోలు తీసుకొని బ్రాంచ్ కి రాగలరు

# పదవ తరగతి ఫలితాలలో... ఆర్చిడ్ స్కూల్ విజయకేతనం.

**100% ఉత్తీర్ణత... 580 మార్కులతో ఎస్. వైష్ణవి స్కూల్ టాపర్.**

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత.**




**జవహర్ నగర్, ఏప్రిల్ 29: (వార్త ప్రభ)** పదవ తరగతి ఫలితాలలో జవహర్ నగర్ లోని ఆర్చిడ్ స్కూల్ విద్యార్థులు 100 % ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఏగురవేశారు. ఆర్చిడ్ స్కూల్ నుండి 70 మంది విద్యార్థులు బోర్డు ఎగ్జామ్ వ్రాయగా 70 మంది పాసయ్యి 100 % ఫలితాలు సాధించారు. 580 మార్కులతో ఎస్. వైష్ణవి స్కూల్ టాపర్ గా నిలిచింది. 573 మార్కులతో రెండవ స్థానం లో... కే. మణిరత్నం, 572 మార్కులతో జి. సహస్ర, ఎం శ్రీ హర్షిని, లు మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత లు మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం శుభ పరిణామం అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లి తండ్రులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇకముందు కూడ కష్టపడి చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

# తండ్రి పేరుతో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయటం అభినందనీయం

**బిజెపి నేత యం.రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ):** స్వర్గస్తులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అలిగేరి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఆయన తనయుడు అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తండ్రి పేరుతో పేదలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు.సమాజ సేవలో అందరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, విజయ్,శ్రీనివాస్ యాదవ్, బాలు, శ్రీకాంత్, కరణ్, బంటి,పరమేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## పెట్రోల్, డీజిల్ వాహనాలకు 'ఎండ్ కార్డ్'..

**కంపెనీలకు గడ్కరీ వార్నింగ్..**

నితిన్ గడ్కరీ ఏదైనా చెబితే అది కేవలం మాటలకే పరిమితం కాదు.. భవిష్యత్తులో రాబోయే పెను మార్పునకు సంకేతం. ఢిల్లీలో జరిగిన ఇండస్ట్రీ ఈవెంట్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు ఆటోమొబైల్ రంగానికి ఒక 'అల్టిమేటం' లాంటివి. పెట్రోల్, డీజిల్ వాహనాల శకం ముగిసిపోతోందని ఆయన ఆయా కంపెనీలకు హెచ్చరించారు. భారత రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తన దార్శనికతతో ఇప్పటికే దేశ వ్యాప్తంగా హైవేల రూపురేఖలను మార్చేశారు. ఇప్పుడు ఆయన దృష్టి వాహనాల ఇంధనంపై పడింది. 'పెట్రోల్, డీజిల్ వాహనాలకు ఫ్యూచర్ లేదు' అని ఆయన చెప్పడం వల్ల ఆటోమొబైల్ కంపెనీల్లో కలకలం మొదలైంది. పెట్రోల్ ధరల సెంచరీ, ఇంధన కొరత, పెరుగుతున్న కాలుష్యం మధ్య భారత్ ఒక కొత్త 'ఇంధన విప్లవం' దిశగా వెళ్తోందని ఈ వ్యాఖ్యలు చాటిచెబుతున్నాయి. గడ్కరీ ఎందుకు ఈ వ్యాఖ్యల చేశారు.. గడ్కరీ వ్యాఖ్యలను విశ్లేషిస్తే మూడు ప్రధాన విషయాలు అర్థం చేసుకోవచ్చు. అందులో ఒకటి భారత్ ఏటా లక్షల కోట్ల రూపాయలను ముడి చమురు దిగుమతుల కోసం వెచ్చిస్తోంది. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకుపోతున్నాయి. ప్రత్యామ్నాయ ఇంధనాలు వాడడం వల్ల ఈ భారాన్ని తగ్గించుకోవచ్చని కేంద్రం భావిస్తోంది. రెండోది.. ప్రపంచంలోని అత్యంత కలుషిత నగరాల్లో మన దేశానికి చెందినవే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రపంచ జనాభాలో భారత్ నెం.1 కాబట్టి ఇక్కడి జనాభా అవసరాలకు తీర్చేందుకు ఎక్కువ మొత్తంలో వాహనాలు ఉపయోగిస్తారు. కాబట్టి పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వచ్చే కార్బన్ ఉద్గారాలను అరికట్టాలంటే ఎలక్ట్రిక్ లేదంటే లేదా గ్రీన్ హైడ్రోజన్ వాహనాలే ఏకైక మార్గం. ఇక మూడో అంశం ఇంధన కొరత – భవిష్యత్తు సవాళ్లు భూగర్భంలో శిలాజ ఇంధనాలు తరిగిపోతున్న వేళ, రాబోయే తరాలకు ఇంధన భద్రత కల్పించాలంటే పునరుత్పాదక ఇంధనాలే ఆధారం. గడ్కరీ పెట్రోల్ వద్దు అని ఎంత సీరియస్ గా చెప్తున్నారో.. ప్రత్యామ్నాయాలను అంతగా ప్రోత్సహిస్తున్నారు. బ్యాటరీ టెక్నాలజీ పెరుగుతుండడం, ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతుండడంతో ఈవీ (ఎలక్ట్రిక్ వెహికిల్స్)లు మొదటి ప్రాధాన్యతగా మారాయి. ఇథనాల్ వంటి బయో ఇంధనాలతో నడిచే ఇంజిన్లను తయారు చేయాలని కంపెనీలకు దిశానిర్దేశం చేస్తున్నారు. భవిష్యత్తులో భారీ వాహనాలు (బస్సులు, లారీలు) గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచేలా ప్రయోగాలు జరుగుతున్నాయి. గడ్కరీ ప్రకటనతో మారుతి, హ్యుందాయ్, టాటా వంటి దిగ్గజ సంస్థలు తమ ప్లాన్లను మార్చుకోవాల్సి ఉంటుంది. పెట్రోల్ ఇంజిన్లపై పెట్టుబడులు తగ్గించి, ఈవీ ప్లాంట్లపై దృష్టి పెట్టడం ఇప్పుడు ఒక 'మెకానికల్ నెసెసిటీ'గా మారింది. వినియోగదారులు కూడా కొత్త వాహనం కొనేప్పుడు అది ఎన్ని రోజులు మార్కెట్‌లో ఉంటుందనే ఆందోళనలో పడ్డారు. నితిన్ గడ్కరీ చెప్పినట్లుగా, టెక్నాలజీ మారుతున్నప్పుడు మనం మారకపోతే చరిత్రలో కలిసిపోతాం. నోకియా, కొడాక్ వంటి సంస్థలు ఎలాగైతే కనుమరుగయ్యాయో.. ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లని ఆటోమొబైల్ కంపెనీలకు కూడా అదే గతి పడుతుందని పరోక్షంగా హెచ్చరించారు. భారతదేశం ఇకపై 'ఇంధన దిగుమతిదారు' నుండి 'ఇంధన ఎగుమతిదారు'గా మారాలనే లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.

## సీనియర్ జర్నలిస్టు,రచయిత అన్నవరపు బ్రహ్మయ్య కి అత్యున్నత పురస్కారం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యంత పురాతన శివాలయం, శివాలయం ముందు తాటి ఆకులతో వేసిన చలువ పందిరి, వేదిక, రమణీయమైన గ్రామీణ వాతావరణం, కల్లాకపటం ఎరుగని ఎలకుర్రు గ్రామస్తుల సమక్షంలో మంగళవారం రాత్రి 8 గంటలకు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారి స్మారక విశ్వదాత–2026 పురస్కారాలను రచయిత సీనియర్ పాత్రికేయుడు అన్నవరపు బ్రహ్మయ్య అందుకున్నారు . ఇంకా ప్రముఖ కవి అక్షరం ప్రభాకర్, మానవతా సంస్థ కన్వీనర్ పి శ్రీరామ్ , సంగీత విధ్వంసరాలు పి శాంతి, , కూచిపూడి నర్తకి శ్రీమతి వేదాంతం దుర్గ భవాని, గుడివాడ పాత్రికేయులు డిబిఆర్ ప్రసాద్ లు అవార్డులను అందుకున్నారు. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారి మనవడు దేశోద్ధారక నాగేశ్వరరావు సమక్షంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల రాజా అందజేశారు . ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన నాగేశ్వరరావు పంతులు మాట్లాడుతూ మా పూర్వీకులు వందల సంవత్సరాల క్రితం ఎలుగురు గ్రామంలో నిర్మించిన శివాలయ ప్రాంగణంలో మా తాతగారు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారు వ్యాపార పరంగా సంపాదించిన కోట్ల రూపాయలను పేద ప్రజలకు సమాజ సేవకు వినియోగించారని తెలిపారు. ఈ కారణంగానే మహాత్మా గాంధీ దేశోద్ధారక నాగేశ్వరావు పంతులు గారికి 'విశ్వదాత' గారి స్మారక విశ్వదాత అనే బిరుదును అందించారని గుర్తు చేశారు. ఆ విశ్వదాత పేరిట ఎన్నో ఏండ్లుగా సాంస్కృతిక విద్య రచన రంగాలలో ప్రముఖులకు అందించటం మాకు ఎంతో సంతోషం కలిగిస్తోందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పామర్రు శాసనసభ్యులు వర్ల రాజా మాట్లాడుతూ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు తెలుగుదేశం పార్టీ రూపశిల్పి అన్న నందమూరి తారకరామారావు వంటి ఎందరో మహానుభావులు పామర్రు నియోజకవర్గానికి చెందిన వారేనని, అటువంటి నియోజకవర్గానికి తాను శాసన సభ్యులుగా ఉండటం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అవార్డు గ్రహీత సీనియర్ పాత్రికేయుడు అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ మానవీయ కోణం లేని ఆర్థిక ప్రగతి వృధా అని ఆర్థిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన అమర్తసేన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. తన సంపాదనను మానవీయ కోణంలో ఖర్చు చేసిన దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారు నేటి తరం ఆదర్శం తీసుకావాలని కోరారు. సీనియర్ పాత్రికేయులు ముదిగొండ శాస్త్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, పామరుకు చెందిన సీనియర్ పాత్రిగాడు ప్రసాదు, పామర్రు మార్కెట్ యాడ్ చైర్మన్ శోభన్ బాబు , టిడిపి నాయకులు ప్రవీణ్ చంద్ర ,వల్లూరిపల్లి గణేష్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమములో ముందుగా ఎల్లకుర్రు గ్రామంలోని ఆటిజమ్ లోపం కలిగిన బాల బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది.

# వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రాణి గారి తోట, నేతాజీ బ్రిడ్జ్, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని వర్టికల్ గార్డెన్స్ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత వల్ల మొక్కలు ఎండిపోకుండా తరచుగా నీరు పోయడం, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న వర్టికల్ గార్డెన్స్‌పై అధిక దృష్టి పెట్టాలని, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ గార్డెన్స్‌ను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా, నగరంలోని రోడ్డు డివైడర్లపై మరియు రోడ్ల ఇరువైపులా నాటిన మొక్కలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమయానికి నీరు పోయడం ద్వారా వాటిని సంరక్షించాలని చెప్పారు. అలాగే, అవసరమైన చోట్ల కొత్త మొక్కలు నాటే కార్యక్రమాలను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కనకదుర్గమ్మ వారధి వద్ద స్లీపింగ్ మిషన్ ద్వారా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ల చివర్లలో స్లీపింగ్ మిషన్ పనితీరుపై అధికారులకు పర్యవేక్షిస్తూ సరైన చర్యలు తీసుకోవాలని, పరిస్థితి నిర్వహణలో వాహనాల వాడుక సంఖ్యను పెంచుతూ నగర పరిశుభ్రతను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ ధ్యానచంద్రతో పాటు జోనల్ కమిషనర్ షమ్మీ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులను అప్కాస్ లో చేర్చాలి

**● ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న జీతాల బిల్లు తక్షణం విడుదల చేయాలి ● కార్మికులకు పెండింగ్ ఉన్న మూడు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలి ● కార్మికుల ఉద్యమానికి సిపిఐ, ఏఐటియుసి మద్దతు**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అత్యవసర సర్వీసు ప్రాంతాలలో కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దుచేసి సదర కార్మికులను అప్కాసులోకి తీసుకొని ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా తమకు చెల్లించాల్సిన మూడు నెలల జీతాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు వేసే కార్మికులు ప్రభుత్వం నుండి బిల్లులు వస్తేనే జీతాలు చెల్లిస్తామని మొండి పట్టు పట్టడం దారుణమని అన్నారు. కాంట్రాక్ట్ వద్ద నుండి అడ్వాన్స్ జీతాలు దగ్గర పెట్టుకోకుండా కాంట్రాక్టులు అప్పజెప్పటం ప్రభుత్వ అధికారుల వైఫల్యం అని విమర్శించారు. లాభాలు వస్తే ఎక్కువ జీతాలు చెల్లించని కాంట్రాక్టర్ ముందుగా జీతాలు చెల్లించేందుకు ఏర్పాటు చేసుకోకుండా కార్మికుల మీద వారి జీతాలు వాయిదాలు వేయడం ద్వారా వ్యాపారాలు చేయటం దుర్మార్గమని అన్నారు. నెల జీతం మీద ఆధారపడి జీవించే వారి పొట్టలు కొట్టాలనుకుంటాం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 21000 /– జీతాలు చెల్లించాల్సి ఉండగా తమ ఇష్టమొచ్చినంత చెల్లించి మిగతాది దోచుకోవటం, ఈ చర్యలను అధికారులు సమర్థించటం సరైనది కాదని అన్నారు. కార్మికులకు జీతాలు చెల్లించటంలో కూడా ఈ కూటమి ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగినప్పటికీ.. నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సమన్వయ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు కాకాని తరుణ్ (బి.జే.పీ.),గాలంకి వెంకటేశ్వరరావు (బి.ఎస్.పీ.), కందుల పరమేశ్వరరావు (ఏ.ఏ.పీ.) యార్లడ్డ ఆంజనేయ రెడ్డి (వై.ఎస్.ఆర్.సి.పీ.), యేదుపాటి రామయ్య (టి.డి.పీ.) జగడం శ్రీనివాసరావు (జనసేన పార్టీ.) తదితరులు ఉన్నారు.

# వినోదాత్మకంగా వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రత్యేక ఆకర్షణలుగా రోబోటిక్ బటర్ ఫ్లై పార్కు, నయాగరా వాటర్ ఫాల్స్**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజ్ఞాన వినోదాత్మకంగా రూపొందించిన వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ బుధవారం సాయంత్రం విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో ప్రారంభమైంది. ఎగ్జిబిషన్ బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీ రామ్ మాట్లాడుతూ సమ్మర్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఈసారి రోబోటిక్ పార్క్ , నయాగరా వాటర్ ఫాల్స్ తో కనువిందుగా ఏర్పాటు చేయడం ఎంతో బాగుందని అన్నారు. పిల్లలతో పాటుగా పెద్దవారిని కూడా ఆకట్టుకుంటున్న ఈ సరికొత్త ఎగ్జిబిషన్ యొక్క స్పెషాలిటీ రోబోటిక్ బటర్ ఫ్లై పార్క్ లో సీతాకోకచిలుకలు, తూనీగలు, తేనిపట్టు పురుగులు ఇలా రకరకాల ప్రకృతిలో ఉన్నటువంటి చిరు ప్రాణులు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రకృతిలో ఉన్న ప్రాణులు అన్నిటిని కూడా సంరక్షించుకోలేని ఎడల రాను రాను కాలుష్యం పెరిగిపోవడం వల్ల పర్యావరణం పాడైపోవడం వల్ల రేపొద్దున్న ఆ జీవులన్నీ అంతరించి పోతాయని, వాటిని ఇలాగే మనం రోబోస్ లో చూడాల్సి వస్తుందని ఇది ఒక చెప్పకనే చెప్పినటువంటి సందేశంగా ఈ ఎగ్జిబిషన్ చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. కాగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు నందివాడ గురు గోపీనాథ్, నందివాడ కిరణ్ కుమార్, అడపా ప్రభాకర్, ఆర్. నారాయణ రావు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసినటువంటి అనేక రకాల స్టాల్స్ మహిళలకు కావలసినటువంటి ఇమిటేటెడ్ జ్యువలరీ, పిల్లలకి కావాల్సినటువంటి అనేక రకాల ఆట వస్తువులు, యువతకు కావాల్సినటువంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ జెయింట్ వీల్ ,కొలంబస్ ,డ్రాగన్ ట్రైన్ ఇలా ఎన్నో ఆకర్షణలతో ఈ ఎగ్జిబిషన్ రూపుదిద్దు కుందని చెప్పారు. అలాగే సాయంత్రం పూట ఆహారకర వాతావరణంలో అల్పాహారం సేకరించేందుకు వీలుగా రకరకాల తినిబండారాల స్టాల్స్ కూడా ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్ 45 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నాలుగు నుండి పది గంటల వరకు ఎగ్జిబిషన్ వేళలుగా వారు తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాజీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, బిజెపి నాయకులు బి. శివకుమార్ పట్నాయక్, పి. శివప్రసాద్, తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక వికాసానికి సమ్మర్ క్యాంప్ ని వినియోగించుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిన్నారుల మానసిక మరియు శారీరక వికాసానికి విజయవాడ నగరపాలక సంస్థ వారు మే 1 నుండి 30, 2026 వరకు నిర్వహించే వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని కమిషనర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. ఈ వేసవి శిక్షణలో పాల్గొనాలంటే దరఖాస్తులకు ఏప్రిల్ 30, 2026 చివరి తేదీ అని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు నేడే చివరి రోజు అని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 16 స్పోర్ట్స్ కేంద్రాలలో షటిల్ బ్యాడ్మింటన్ , స్విమ్మింగ్, క్రికెట్, స్కేటింగ్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ మరియు యోగ లలో వేసవి శిక్షణను నిర్వహిస్తున్నారని అన్నారు. సర్ విజ్జీ స్విమ్మింగ్ పూల్ గాంధీనగర్ , కేఎల్ రావు స్విమ్మింగ్ పూల్ చిట్టీనగర్, గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్, డిఆర్ ఆర్ ఇండోర్ స్టేడియం యం.జి రోడ్డు , చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం పటమట , గాంధీజీ ఇండోర్ స్టేడియం వన్ టౌన్లో...షటిల్ బ్యాడ్మింటన్, రోస్ గార్డెన్ పార్క్ భవానీపురం , జీవీఎస్ శాస్త్రి పార్క్ సత్యనారాయణపురం , రాజీవ్ గాంధీ పార్క్లో వన్ టౌన్ స్కేటింగ్, పగోడా పార్క్ వన్ టౌన్ , కేదారేశ్వరపేట పార్క్లో క్రికెట్, చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట లో టేబుల్ టెన్నిస్ మరియు యోగ లో వేసవి శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం. చేసుకోవాల్సిందిగా విన్నవించారు.

## ముస్లిం మైనార్టీల మేలు కోరేదే తెలుగుదేశం పార్టీ- ఎం.ఎస్. బేగ్ ప్రశంసలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో కష్టించే ప్రతి కార్యకర్తను అందలం ఎక్కిస్తాననే చంద్రబాబు హామీ అమలుతో మడమతిప్పని పార్టీగా తెదేపా కీర్తిని అధిరోహించింది. తనలాంటి ఎందరో కార్యకర్తలు నేడు పార్టీ ఉన్నత పదవుల వరకు చేరుకుంటున్నారంటే తెదేపా కమిట్మెంట్ ఎంత బలమైనదో మరోసారి రుజువు అయ్యింది. కార్యనిర్వాహక పదవి నుండి అధికార ప్రతినిధిగా తనను నియమించిన పార్టీ అధినేత గౌరవ చంద్ర బాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భారతదేశ చరిత్రలో ముస్లిం మైనార్టీలకు ఒక సముచిత గౌరవం కల్పించే పార్టీ ఒక్క తెదేపాకు మాత్రమే దక్కుతుందన్నారు. నాటి ఎన్టీఆర్ మొదలుకొని నేటి చంద్రబాబు వరకు ఇదే పందా కొనసాగుతోందని ఎమ్ ఎస్ బేగ్ సంతోషం వెలుగుచ్చారు.

## సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అంద చేత




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాతబస్తీ 46 వ డివిజన్ కు చెందిన కట్టా రమ్య కృష్ణ కు రెండు రోజుల క్రితం చిన్నారి జన్మించినది.. ఆ చిన్నారికి అనారోగ్య కారణంగా ఎన్ ఐ సీ యూ లో చికిత్స అందించాలని వైద్యులు తెలిపారు. వైద్యానికి 7,05,000/– రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు.. చిన్నారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాసారు.. దీనికి సంబంధించిన ఎల్వోసీ ను బుధవారం చిన్నారి కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బుద్ధ వారి గుడి చైర్మన్ పిల్లా సుదర్శన్ రావు. ఆలయ ధర్మకర్త ఉప్పాడి రాము, సుజనా మిత్ర లు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కట్టా రాఘవులు నియామకం



**కైకలూరు ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సీనియర్ నాయకులు కట్టా రాఘవులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అభివృద్ధికి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల సంక్షేమానికి కట్టా రాఘవులు గారు విశేషంగా కృషి చేస్తారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం ఆయన రాజకీయ సేవలకు గుర్తింపుగా భావిస్తూ పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్టా రాఘవులు కి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్‌లో సుధీర్ బాబు పదవీ విరమణకు ఘన సన్మానం

**ఇబ్రహీం పట్నం, ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసు సిబ్బంది శ్రమ ఫలితంగానే ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని అడిషనల్ డీజీ, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ప్రతి పనిలో ఎత్తుపల్లాలు సహజమని, క్రమశిక్షణతో పనిచేస్తూ పోతే ఫలితం దానంతటదే వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈరోజుతో పదవీ విరమణ పొందుతున్న సుధీర్ బాబుకి ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, అయితే తమ సేవల ద్వారా ప్రజలకు ఎంత మేలు చేశామన్నదే ముఖ్యమని అన్నారు. ఆ సేవల ఫలితాలు చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. పూర్వ రాచకొండ పోలీస్ కమిషనరేట్‌తో పాటు ప్రస్తుత ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో క్షేత్రస్థాయి పోలీసుల సహకారంతోనే మంచి ఫలితాలు సాధించామని గుర్తుచేశారు.దాదాపు 31 సంవత్సరాల సేవా కాలంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన, పోలీసు శాఖలో పనిచేయడం సాహసోపేతమని తెలిపారు. బాధ్యతతో పనిచేస్తేనే ఫలితం వస్తుందని, ప్రతి స్థాయిలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు.పోలీసు శాఖలో అరుదైన అవకాశాలు తనకు దక్కాయని, నాలుగు కమిషనరేట్లలో కమిషనర్‌గా పనిచేసే అవకాశం లభించిందని తెలిపారు. పూర్వ రాచకొండ, ప్రస్తుత ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లను నంబర్ వన్ స్థానానికి



తీసుకువచ్చామని పేర్కొన్నారు. క్రైమ్, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత వంటి అంశాల్లో కమిషనరేట్ అగ్రగామిగా నిలిచిందని చెప్పారు. ఈ విజయాల్లో క్షేత్రస్థాయి పోలీసుల పాత్ర కీలకమని వివరించారు.

**సుధీర్ బాబు సేవా విశేషాలు** సుధీర్ బాబు తెలంగాణ కేడర్‌కు చెందిన 2001 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి. 15 ఏప్రిల్ 1966న జన్మించిన ఆయన, తన సేవా ప్రస్థానంలో అనేక కీలక ఫీల్డ్ మరియు నాయకత్వ బాధ్యతలను నిర్వహించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ ఎస్పీ, విజయవాడ డీసీపీ, హైదరాబాద్ డీసీపీ, టాస్క్ ఫోర్స్ డీసీపీ, సిపిఎల్ కమాండెంట్, అల్వాల్ డీసీపీ, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ, శంషాబాద్ డీసీపీ, వెస్ట్ జోన్ డీసీపీ, ట్రాఫిక్ డీసీపీ వంటి కీలక పదవుల్లో సేవలందించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్, రాచకొండ జాయింట్ సీపీ (డి.ఐ.జి.హోదా), ఐజీపీగా రాచకొండ అదనపు




సీపీ, హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు సీపీ, మల్టీ జోన్-II ఐజీ, రాచకొండ సీపీ వంటి బాధ్యతలను నిర్వహించారు.ప్రస్తుతం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా సేవలందిస్తూ ఆధునిక పోలీసింగ్ విధానాలను అమలు చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పరచి, ప్రజాకేంద్రిత విధానాలతో నేర నియంత్రణలో విశేష ఫలితాలు సాధించారు.ఆయన ప్రతిభను గుర్తిస్తూ 2012లో ఇండియన్ పోలీస్ మెడల్, 2025లో ప్రతిష్టాత్మక "అతి ఉత్కృష్ట సేవా పథకం" అవార్డులు అందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్, బ్రిటిష్ పోలీస్ సంస్థల వద్ద శిక్షణ పొందారు.క్రమశిక్షణ, నిబద్ధత, మానవతా దృక్పథంతో పనిచేసిన ఆయన సేవలు పోలీసు శాఖకు విశిష్టంగా నిలిచాయి. ఆయన సేవా ప్రస్థానం పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జాయింట్ సీపీ చందనా దీప్తి , ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ భాషా , మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి , చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ , షాద్‌నగర్ డీసీపీ సిరీష , ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ , అదనపు డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.వి.పీ. రాజు , ఏసీపీ హుస్సేన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు.

## మే 1 నుండి 21 వరకు పిల్లలకు ఉచిత వేసవి యోగ శిక్షణ తరగతులు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** శాంతివన్ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ కాలనీ యోగ సెంటర్ వద్ద ఉదయం 7.15 నుండి 8.15 గంటల వరకు ఉచిత యోగా శిక్షణ తరగతులు జరుగునని యోగ గురువు లంకె జనార్దన్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా 6301454859 మొబైల్ నెంబర్ కి ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. యోగా తరగతులకు వచ్చేవారు యోగ మ్యాట్ లేదా దుప్పటి, నాప్కిన్, టవల్, వాటర్ బాటిల్ విధిగా తమతో పాటు తెచ్చుకోవాలన్నారు.

## పెట్రోల్ బంక్‌లపై తహాశీల్దారు తనిఖీలు



**సంగం ఏప్రిల్ 28(వార్తప్రభ ప్రతినిధి)** సంగం మండలంలో పెట్రోల్ కొరతపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.ఈ క్రమంలో తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు మండలంలోని అన్ని పెట్రోల్ బంక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా బంక్‌లలో ఇంధన నిల్వలను పరిశీలించిన తహాశీల్దారు సరిపడా స్టాక్‌ను ఎప్పటికప్పుడు ఉంచాలని యజమానులకు సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన పారదర్శకంగా విక్రయాలు నిర్వహించాలని బంక్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. పెట్రోల్ కొరతపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇచ్చారు.

# చేజర్ల రైతులకు నీళ్లు ఇవ్వండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**చేజర్ల ఏప్రిల్ 29 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని చేజర్ల మండల రైతులకు రెండో కారు పంట సాగు చేసుకునేందుకు అవసరమైన సాగునీరు విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సోమశిల జలాశయం మన నియోజకవర్గంలోనే ఉన్నప్పటికీ దక్షిణ కాలువ ద్వారా నీరు కోరుతున్న రైతులకు సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో అధికారులు దక్షిణ కాలువ నీటిని కలువాయి మండలం వెదనపర్తి వరకే పరిమితం చేస్తామని చెప్పారని 22 ఎల్ కాలువ ద్వారా చేజర్ల మడపల్లి బోడిపాడు గ్రామాలకు నీరు అందించలేమని పేర్కొన్నారని తెలిపారు.ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు.గత ఐదేళ్లలో ఎప్పుడూ చేజర్ల మండలానికి నీటిని ఆపిన సందర్భాలు లేవని నాన్-డెల్టా రైతులకు కూడా పెన్నా డెల్టా రైతులతో సమానంగా నీటిని అందించిన పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం చేజర్ల మడపల్లి బోడిపాడు గ్రామాల్లో సుమారు 1200 ఎకరాల సాగుభూమి నీటి కోసం ఎదురుచూస్తోందని పేర్కొన్నారు.రబీ సీజన్ లో పెద్దగా ఆదాయం లేని ఆయా గ్రామాల రైతులకు ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు నీరందిస్తే రెండో పంటతోనైనా కొంత మేర నష్టాలను పూడ్చుకుంటారని కలువాయి మండలం వెదనపర్తి నుండి దిగువకు చేజర్ల మండలంలోని చేజర్ల, మడపల్లి, బోడిపాడు గ్రామాలకు నీటిని



అందించాలన్నారు.మన నియోజకవర్గంలోనే ఉన్న సోమశిల జలాశయం నుంచి పూర్తి స్థాయిలో నీరు విడుదల చేసి రైతులు రెండో పంట సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మే 4వ తేది నీటి విడుదల సమయానికి అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు నష్టపోకుండా వెంటనే జోక్యం చేసుకోవాలని మేకపాటి విక్రమ్ రెడ్డి స్పష్టం చేశారు.

## యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ సామాజిక బాధ్యత

### ట్రాఫిక్ పోలీసులకు వేసవి కిట్ల పంపిణీ



**శ్రీకాళహస్తి :ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండుతున్న ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అండగా నిలుస్తూ యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ సంస్థ సేవా కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్లు, సన్ గ్లాసెస్, నోస్ మాస్క్‌లను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ కుమార్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ గోవిందు సమక్షంలో జరిగింది.సి.ఐ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, తీవ్ర ఎండలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సేవా కార్యక్రమం నిర్వహించిన యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ సంస్థను ఆయన అభినందించారు. యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు హేమకుమార్ మాట్లాడుతూ, సమాజ సంక్షేమం కోసం సంస్థ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ సభ్యులు సాయి కిరణ్, నారాయణ, సురేష్, అంజయ్య, ప్రిన్సిపాల్ లలిత మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'హర్మ్యూజ్' దాటిన అమెరికా యుద్ధనౌకలు?



పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు కొనసాగిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన రెండు యుద్ధనౌకలు హర్మ్యూజ్ జలసంధిని దాటినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వచ్చాయి. ఒకవేళ ఇదే నిజమైతే.. ఇరాన్‌తోయుద్ధం మొదలైన తర్వాత అమెరికా నౌకలు హర్మ్యూజ్‌ను దాటడం ఇదే తొలిసారి. ఈ జలసంధిని తెరిచే ప్రయత్నం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటన చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

## మత్తు పదార్థాల వినియోగం పై ఉక్కుపాదం మోపాలి..

### జిల్లా కలెక్టర్ హరిత.

**ఆసిఫాబాద్,ఏప్రిల్ 29 (వార్తా ప్రభ** జిల్లాలో గంజాయి సాగు చేసిన, వినియోగించిన, రవాణ ,చేసే వారిని గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ భ్యూరో సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మోర్మాట్ అదనపు ఎస్పి అడ్మిన్ చిత్ర రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు, గంజాయి వినియోగం, అక్రమ రవాణ చేసే వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి ,ఇతర మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడై కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని మిగిలిస్తున్నారని, మత్తులో వుండి ఎన్నో నేరాలకు కారనమౌతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గంజాయి సాగు చేసే వారిని గుర్తించి వారికి ప్రభుత్వమూ నుండి అందే సంక్షేమ పథకాలను రద్దు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన పర్చులన్నారు. పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులకు గంజాయి, సేవించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని వాటి వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల, కళాశాలల సమీపంలో వుండే పాన్ టేలాలు,కిరణా దుకాణాల పై నిఘా పెట్టాలని అన్నారు. కల్లు కశీపాండ్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, రోజు వారి కూలీలకు, గంజాయి సేవించడం వల్ల జరిగే నష్టాల పై అవగాహన పర్చాలన్నారు. వాహనాలు, ఆటోలను ప్రతి రోజు తనిఖీలుచేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో డ్రగ్ వినియోగం వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన



కల్పించాలన్నారు. ప్రతి గ్రామములో కళాజాత బృందాలతో గంజాయి సాగు, చేసిన, సేవించిన, రవాణ చేసే వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఆ దిశగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు రహిత జిల్లాగా, ఆరోగ్య కరమైన జిల్లాగా,తీర్చి దిద్దేవిదంగా అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మత్తు పదార్థాలు సవించడం వల్ల జరిగే నష్టాల పై ప్రతి ఒక్కరికి తెలియ పర్చాలన్నారు. వైద్య బృందాలు , సిబ్బంది ప్రతి పాఠశాలలు , కళాశాలలను సందర్శించి విద్యార్థుల మానసిక స్థితిని, ఆరోగ్య లక్షణాలను గుర్తించాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి మత్తు పదార్థాలు అక్రమ రవాణ జరుగకుండా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. మెడికల్ షాపులలో లభించే అధిక మోతాదు మందుల విక్రయాల పై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశం లో సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే అధార్ కార్డు తప్పని సరి అని ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధార్ మానిటరింగ్ కమిటి సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ చిత్త రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, యు.ఐ.డి.ఎ. ఐ.స్టేట్ అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలన్నారు. శీ నుండి 5 సవత్సరాల లోపు పిల్లలకు అధార్ కార్డు తప్పని సరి అన్నారు. 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు 13781 మంది విద్యార్థులు అధార్ అప్ డేట్ చేసుకోలేదని 15 సంవత్సరాలు దాటినా వారు 5130 మంది విద్యార్థులు ఇంకా అధార్ అప్ డేట్ చేసుకోలేదని ప్రతి ఒక్కరు అప్ డేట్ చేసుకోవాలన్నారు. నీట్, ఎం సెట్, పోటి పరిక్షలకు బయో మెట్రిక్ హాజరు విధానం ఉంటుందని అధార్ అప్ డేట్ కాక పోతే బయోమెట్రిక్ హాజరు సమస్య ఉంటుందని తెలిపారు. పుట్టిన తేది రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో అధార్ ను అనుసధానం చేసుకోవాలన్నారు. పి వి టి జి గ్రామాలలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండేలా ప్రత్యేక అధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అధార్ కార్డు లో 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలన్నారు. జిల్లాలో 87 అధార్ నమోదు కేంద్రాలు పని చేస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతం రాజ్, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రేష్ఠమైన పలుకులు

మేలు చేసిన వారికి
కీడు చేయకూడదు
నోరు లేని వాటిని
హింసపెట్టకూడదు
తెలివి కల్గినవాడు
ఏలుబడే చేయును
అదే లేని నాడు
బానిసగా బ్రతుకును
దైవాన్ని వీడితే
దయ్యాన్ని చేరితే
మోక్షానికి దూరము
బ్రతుకులగును ఘోరము
ఆత్మీయ బంధమే



అనురాగ గంధమే
ముగ్ధమనోహరమే
మెడలోన హారమే
**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,

## టెన్త్ ఫలితాల వేళ విద్యార్థులకు ధైర్యం అవసరం

### "ఫెయిల్" అంతం కాదు, కొత్త ఆరంభం!




**కైకలూరు, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ)**రేపు విడుదల కానున్న టెన్త్ ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ముందుకు సాగాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. పరీక్షల్లో విజయం సాధించిన వారికి అభినందనలు తెలిపే సమయంలో, ఫలితాలు ఆశించినట్లుగా రాకపోయినా నిరాశ చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు."ఫెయిల్" అనేది జీవితానికి ముగింపు కాదు... అది మొదటి మెట్టుకు బలమైన పునాది మాత్రమే. ఒక్క పరీక్ష ఫలితం మన భవిష్యత్తును నిర్ణయించదు. మనలో ఉన్న సామర్థ్యం, కృషి, పట్టుదలే నిజమైన విజయాన్ని తీసుకువస్తాయి.పరీక్షల్లో విఫలమైన విద్యార్థులు కంగారు పడకుండా, తాము చేసిన పొరపాట్లను గుర్తించి మళ్లీ ప్రయత్నిస్తే విజయాన్ని అందుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచంలో ఎన్నో గొప్ప వ్యక్తులు మొదటి ప్రయత్నంలో విఫలమైన తర్వాతే విజయాన్ని అందుకున్న ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు.

**విద్యార్థులకు సూచనలు** ఫలితాన్ని ఒక అనుభవంగా తీసుకోండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడండి మళ్లీ ప్రయత్నించే ధైర్యం పెంచుకోండి మీపై నమ్మకం కోల్పోకండి

**తల్లిదండ్రుల బాధ్యత** ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి చేయకుండా, వారికి మానసిక బలం ఇవ్వాలి. ప్రోత్సహించాలి, అండగా నిలవాలి.ఒక ఫలితం కాదు... మీ ప్రయాణమే మీ విజయాన్ని నిర్ణయిస్తుంది!ధైర్యంగా ముందుకు సాగండి మీ భవిష్యత్తు ఇంకా మీ చేతుల్లోనే ఉంది.

## ఎస్సీ సర్టిఫికెట్ల జారీ,ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్షించాలి

### బీజేపీ ఎస్సీ మోర్చాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

### జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పన

**జగిత్యాల, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ** జిల్లాలో ఎస్సీ సర్టిఫికెట్ల జారీ మరియు ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్షించాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం ఆయన బీజేపీ నాయకులతో కలసి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారుఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ ఒరగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ సర్టిఫికెట్ల జారీ మరియు ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని, 1950 షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందని వ్యక్తులు ఎస్సీ హోదాకు అర్హులు కారని స్పష్టం చేసింది.క్రిస్టియన్ లేదా ఇస్లాం మతాలకు మారిన వెంటనే ఎస్సీ హోదా పూర్తిగా కోల్పోతారని కోర్టు తెలిపిందని అన్నారు.కేవలం ఎస్సీ సర్టిఫికేట్ ఉన్నంత మాత్రాన ప్రయోజనాలు పొందలేరని, వాస్తవంగా ఇతర మతాన్ని ఆచరిస్తే ఆ హక్కులు వర్తించవని కోర్టు పేర్కొందని, ఒకేసారి ఇతర మతాన్ని ఆచరిస్తూ ఎస్సీ హక్కులు క్లెయిమ్ చేయలేరని స్పష్టం చేసిందనీ చంద్రశేఖర్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో నిజమైన ఎస్సీ హిందూ సమాజం హక్కులు దెబ్బతింటున్నాయని. ఇతర మతాలకు మారిన వ్యక్తులు ఎస్సీ సర్టిఫికెట్లు కొనసాగించడం వల్ల ఎస్సీలు నష్టపోతున్నారని అన్నారు. విద్యా సంస్థల్లో రిజర్వేషన్ సీట్లు ఆక్రమించడం జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్యాయంగా అవకాశాలు పొందడం జరుగుతున్నాయని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొవలని కోరారు అధిక మార్పిడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహించాలని, అభ్యర్థుల మతాచరణపై పరిశీలన చేయలని, ఇతర మత సంస్థల్లో కీలక పాత్రలు ఉన్నవారిని గుర్తించాలని, స్థానికుల ద్వారా ధృవీకరణ విధానం అమలు చేయాలని, ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని, చట్టపరమైన ప్రక్రియ అనంతరం అర్హత లేని వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి,ఏప్రిల్ 29.(వార్తా ప్రభ ప్రతినిధి)**మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాధారు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ శెట్కార్ తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా కళాబారతి లో జరిగిన శిశు భద్రత మరియు రక్షణ కార్యక్రమంలో ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు.ప్రజల వద్దకే పాలన అనే నినాధంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. యువత సోషల్ మీడియాకు,డ్రగ్స్ కి దూరంగా వుంది చదువులపై దృష్టి సారించి తల్లితండ్రులకి, గురువులకి,రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ పర్యటనలో భాగంగా జిల్లా రివ్యూ,సఖి సెంటర్ ప్రారంభోత్సవం,స్నేహ సోసైటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళల చదువు కోసం ప్రవేశపెట్టిన కార్యక్రమం, ప్రభుత్వం దివ్యంగుల కోసం ప్రవేశ పెట్టిన ఉచిత స్కూటీల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రటరీ అనిత రాంచంద్రన్,జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,జిల్లా అధికారులు,కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కని కలిసి కృతజ్ఞతలు తెలిపిన డిసిసి ఉపాధ్యక్షుడు గంప ప్రసాద్



**కామారెడ్డి,ఏప్రిల్ 29.(వార్తా ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ని కలిసి ఇటీవల కామారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గా అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ కి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.గంప ప్రసాద్ నియామకం పార్టీని బలోపితం చేయడానికి దోహం చేస్తుందని వారు పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కీలక సహకారం



**కామారెడ్డి,ఏప్రిల్ 29.(వార్తా ప్రభ ప్రతినిధి))**ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి, “ఈ చెక్కును ఎమ్మెల్యే మదన్ మోహన్ పంపించారు” అని చెప్పి అందజేశారు. అలాగే, “దయచేసి నా పేరు చెప్పకండి, నా ఫోటో కూడా తీయకండి” అని వినయంగా కోరారు.

**కుడి చేతితో సహాయం చేస్తే ఎడమ చేతికి తెలియకూడదు అంటే ఇదేనేమో**సదాశివనగర్ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ విశేష సహకారం అందించారు. ఆలయ విద్యుత్ నిర్వహణలో భాగంగా రూ.2 లక్షల 50 వేల విద్యుత్ బిల్లును మాఫీ చేయించడంతో పాటు, గత 5 సంవత్సరాలుగా కొనసాగుతున్న కరెంట్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించారు.ఆలయానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించడంతో భక్తులకు, ఆలయ నిర్వహణకు ఎంతో ఉపశమనం లభించింది.

అలాగే ఆలయం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి, వెంటనే ఎస్టిమేషన్ సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి,ఏప్రిల్ 29.(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగాఅడ్లూర్ గ్రామం 2వ వార్డ్ లోని లబ్దిదారుల గృహప్రవేశానికి వెళ్లి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం లో చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక 2వ వార్డ్ కౌన్సిలర్ మోతిలాల్, 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డ మీది మహేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, లబ్దిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన కొత్త ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థ నిర్మాణం



**న్యూ ఢిల్లీ,** భారత్ లో ఆన్‌లైన్ గేమింగ్ కోసం జాతీయ విధానాన్ని రూపొందించడమనేది అవకాశాలు, సవాళ్లతో కూడుకున్నది. గత దశాబ్ద కాలంలో, పెరిగిన స్మార్ట్ ఫోన్ల వినియోగం, అందుబాటులో ఇంటర్నెట్ తో పాటు సాంకేతికతపై ఆసక్తి ఉన్న యువత వల్ల డిజిటల్ గేమింగ్ రంగం శరవేగంగా విస్తరించింది. అందుకే.. అవకాశాలు, సవాళ్లు రెండింటినీ దృష్టిలో ఉంచుకుని, ఆన్‌లైన్ గేమింగ్ కోసం జాతీయ స్థాయి విధానాన్ని రూపొందించాలని భారత్ నిర్ణయించింది. ఈ వృద్ధి వల్ల నూతన ఆవిష్కరణలకు, నైపుణ్యాభివృద్ధికి, సృజనాత్మక పరిశ్రమలకు, ఉపాధి కల్పనకు ఎన్నో మంచి అవకాశాలు ఏర్పడ్డాయి. ఇవి గేమింగ్‌తో పాటు, వ్యవస్థీకృత పోటీ గేమింగ్ కూడా భారత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతాన్నిచ్చే సామర్థ్యాన్ని చాటుకున్నాయి.అయితే, ఈ అవకాశాలతో పాటుగా, ఎటువంటి నియంత్రణ లేని ఆన్‌లైన్ మనీ గేమింగ్---ముఖ్యంగా బెట్టింగ్, జూదం ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ---తీవ్రమైన సామాజిక, ఆర్థిక ఆందోళనలకు దారితీసింది. ఇటువంటి అనేక సేవలు రాష్ట్ర సరిహద్దులు దాటి లేదా విదేశీ అధికార పరిధి నుంచి నిర్వహిస్తున్నారు. దీంతో స్థానిక భద్రతా నియమాలను తప్పించుకోవడంతో పాటు చట్టాల అమలుకు కష్టతరమవుతుంది. ఆకర్షణీయమైన ప్రకటనలు, మానసిక స్థితిని ప్రభావితం చేసే డిజైన్ ఫీచర్ల వల్ల, వినియోగదారులు వీటికి అలవాటు పడి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందులు, డిజిటల్ పేమెంట్ వ్యవస్థల దుర్వినియోగం, సరిహద్దులు దాటి జరిగే అపారదర్శక ఆర్థిక లావాదేవీల వల్ల మోసాలు, మనీ లాండరింగ్, ఆర్థిక అస్థిరత వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ పరిణామాలు, వ్యక్తులను---ముఖ్యంగా యువతను రక్షించడంతో పాటు, చట్టబద్ధమైన గేమింగ్ రంగాన్ని బాధ్యతాయుతంగా వృద్ధి చేసేలా ఒక జాతీయ విధానం ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి.అంతే కాకుండా, ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లు, ఈ-స్పోర్ట్స్ అని పిలవబడే వ్యవస్థీకృత పోటీ క్రీడల చట్టబద్ధమైన విభాగాలకు మద్దతు ఇచ్చే ఏకీకృత సంస్థాగత నిర్మాణం లేకపోవడం కూడా ఒక ప్రధాన లోపంగా మారింది. గేమ్‌లను రూపొందించే డెవలపర్‌లకు తమ గేమ్‌లను ఏ విభాగంలో చేర్చాలో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. అదే సమయంలో, సామాన్య వినియోగదారులు చట్టబద్ధమైన వినోదానికి, చట్టవిరుద్ధమైన జూదానికి మధ్య తేడాను గుర్తించలేక ఇబ్బంది పడ్డారు. అందువల్ల, కేవలం హానికరమైన కార్యకలాపాలను నిషేధించడమే లక్ష్యం కాదు, వినియోగదారులను రక్షిస్తూనే, బాధ్యతాయుతమైన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక సమతుల్య విధానాన్ని ఏర్పాటు చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025 ఈ సమతుల్య విధానాన్నే ప్రతిబింబిస్తుంది. గేమింగ్ డెవలపర్లు, ఈ-స్పోర్ట్స్ సంస్థలు, న్యాయ నిపుణులు, సాంకేతిక నిపుణులు, పౌర సమాజంలోని ఇతర భాగస్వాములతో విస్తృతమైన చర్చలు జరిపిన తర్వాత దీనికి తుది రూపునిచ్చారు. ఆటల వర్గీకరణ పారదర్శకంగా ఉండాలని, పాటించాల్సిన నిబంధనలు స్పష్టంగా ఉండాలని, చట్టబద్ధమైన గేమింగ్ రకాలను గుర్తించడానికి సరళమైన మార్గాలు ఉండాలని ఈ చర్చల్లో ప్రతినిధులు కోరారు. చట్టవిరుద్ధమైన జూద వేదికలపై కఠినమైన చర్యలు తీసుకుంటూనే, చట్టబద్ధమైన వినోద, పోటీ గేమింగ్‌ను ప్రోత్సహించేలా ఉండాలని సూచించారు. కార్యాచరణ స్థాయిలో, ఈ విధానం ఒక క్రమబద్ధమైన ప్రక్రియను ప్రవేశపెట్టింది. ఇది ఒకదానితో ఒకటి అనుసంధానించిన మూడు దశల ఆధారంగా రూపుదిద్దుకుంది. అవే... నిర్ధారణ, గుర్తింపు మరియు నమోదు. ఈ దశలు ఒకదాని తర్వాత ఒకటి వరుస క్రమంలో జరుగుతాయి. వీటిని ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం, దాని నిబంధనలలో పేర్కొన్న చట్టబద్ధమైన నిర్వచనాలతో కలిపి అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.నిర్ధారణ అనేది ఒక గేమ్‌ను పరిశీలించి, వర్గీకరించే నియంత్రణ ప్రక్రియలో ఒక ప్రవేశ ద్వారం లాంటిది. ఇది ప్రతి ఆన్‌లైన్ గేమ్‌కు తప్పనిసరి కాదు, కేవలం కొన్ని పరిమిత, నిర్దిష్ట పరిస్థితులలో మాత్రమే అవసరమవుతుంది. అతి ముఖ్యంగా, ఈ-స్పోర్ట్స్ (వ-ంజూశీతీం) గుర్తింపు పొందే ముందు నిర్ధారణ ప్రక్రియ తప్పనిసరి. ఇది సదరు పోటీలు చట్టబద్ధమైన భద్రతా నియమాలకు లోబడి ఉన్నాయని, వాటిలో ఎటువంటి జూదపు అంశాలు లేవని నిర్ధారిస్తుంది. సాధారణంగా, ఒక గేమ్ ‘ఆన్‌లైన్ మనీ గేమింగ్’ పరిధిలోకి వస్తుందని అనుమానం ఉన్నప్పుడు, ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని రకాల ‘ఆన్‌లైన్ సోషల్ గేమ్‌ల’కు వర్గీకరణ అవసరమైనప్పుడు, లేదా నిషేధిత కార్యకలాపాలకు దారితీసే ఆర్థిక అంశాలు ఉన్నాయని ఫిర్యాదులు లేదా నిఘా సమాచారం అందినప్పుడు కూడా నిర్ధారణ అవసరమవుతుంది. అలాగే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశించినప్పుడు కూడా ఈ ప్రక్రియ చేపడతారు. ఈ విధంగా ముందుగానే వర్గీకరించడం ద్వారా, చట్టవిరుద్ధమైన ఆర్థిక నమూనాలు వ్యవస్థలోకి రాకుండా నిరోధించవచ్చు, అదే సమయంలో చట్టబద్ధమైన గేమ్‌లు నియంత్రణ పరమైన స్పష్టతతో ముందుకు సాగడానికి అవకాశం ఉంటుంది.నిర్ధారణ ప్రక్రియ పూర్తైన తర్వాత, అర్హత కలిగిన గేమ్‌లు గుర్తింపు దశకు చేరుకుంటాయి. ఈ-స్పోర్ట్స్ గుర్తింపు అనేది ‘నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్, 2025’ నిబంధనల ప్రకారం జరుగుతుంది. దీని కోసం ఆ గేమ్‌లో వ్యవస్థీకృత మల్టీప్లేయర్ విధానం, ముందుగా నిర్ణయించిన పోటీ నియమాలు ఉండాలి. అలాగే, ఆట ఫలితం అనేది కేవలం మానసిక చురుకుదనం, శారీరక నైపుణ్యం లేదా వ్యూహాత్మక నిర్ణయాల మీద మాత్రమే ఆధారపడి ఉండాలి. పోటీకి సంబంధించిన పరిపాలనా ఖర్చులు, ప్రతిభ ఆధారిత బహుమతుల కోసం మాత్రమే పాల్గొనే వారి నుంచి ఫీజులు వసూలు చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే, ఏ రూపంలోనైనా సరే బెట్టింగ్ లేదా జూదం నిర్వహించడం కచ్చితంగా నిషేధం. గుర్తింపుకు ముందే ‘నిర్ధారణ’ ప్రక్రియను తప్పనిసరి చేయడం ద్వారా, గుర్తించిన ఈ-స్పోర్ట్స్ అన్నీ చట్టబద్ధమైన భద్రతా ప్రమాణాలకు లోబడి ఉన్నాయని నిర్ధారించుకోవచ్చు.దీనికి సమాంతరంగా, వినోదం, సామాజిక అనుసంధానం కోసం ఉద్దేశించిన ‘ఆన్‌లైన్ సోషల్ గేమ్స్’ నమోదు కోసం కూడా ఈ విధానం ఒక మార్గాన్ని ఏర్పాటు చేసింది. ఇవి ఆర్థిక లాభాల కోసం కాకుండా, కేవలం వినోదం కోసం రూపొందించినవి. ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన ఆన్‌లైన్ సోషల్ గేమ్ కేటగిరీలకు మాత్రమే నమోదు తప్పనిసరి అవుతుంది. ఒకవేళ వర్గీకరణలో స్పష్టత అవసరమైతే, సదరు గేమ్‌లో జూదపు అంశాలు లేవని ధృవీకరించుకోవడానికి, నమోదు ప్రక్రియ కంటే ముందే ‘నిర్ధారణ’ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.ఈ ప్రక్రియలో చివరి దశ నమోదు. ఇది నియంత్రణ సంస్థలకు గేమింగ్ కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహనను కల్పిస్తుంది. అలాగే, తగిన పర్యవేక్షణ మరియు జవాబుదారీతనాన్ని అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది. సాధారణంగా ఈ-స్పోర్ట్స్ గుర్తింపు పొందిన తర్వాత లేదా ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని రకాల ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లకు ఈ నమోదు ప్రక్రియ వర్తిస్తుంది. ఒకవేళ ‘నిర్ధారణ’ ఫలితాల ప్రకారం అధికారిక పర్యవేక్షణ అవసరమని తేలినా, లేదా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పర్యవేక్షణ అవసరమని ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా భావించినా నమోదు చేయాలని ఆదేశించవచ్చు. ఇక్కడో ముఖ్యమైన విషయం... నమోదు అనేది మొత్తం గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌కు కాకుండా, సదరు సంస్థ అందించే ప్రతి విడి గేమ్‌కు వర్తిస్తుంది. దీనివల్ల అనవసరమైన భారం లేకుండా నిబంధనలను పాటించేలా చేయవచ్చు, ఏయే గేమ్‌లకు అనుమతి ఉందో అధికారికంగా ఒక నమ్మకమైన రికార్డును నిర్వహించడానికి అధికారులకు సాధ్యమవుతుంది.ప్రస్తుత విధానం, సమస్య వచ్చిన తర్వాత స్పందించే పద్ధతి నుంచి ముందుగానే నివారించే పాలన వైపు మళ్లింది. ‘నిర్ధారణ’ అనేది ఒక ప్రాథమిక వడపోతగా పనిచేస్తుంది, ‘గుర్తింపు’ చట్టబద్ధమైన వ్యత్యాసాన్ని స్థాపిస్తుంది, మరియు ‘నమోదు’ అనేది నియంత్రణ సంస్థలకు స్పష్టతనిస్తూనే తగిన పర్యవేక్షణను, జవాబుదారీతనాన్ని కల్పిస్తుంది. అదే సమయంలో, చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవడం కోసం వెబ్‌సైట్ల బ్లాకింగ్, ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియాదర్యాప్తులు మరియు ఆర్థిక లావాదేవీలను అడ్డుకోవడం వంటి చర్యలను, ముఖ్యంగా విదేశీ ఆపరేటర్లను లక్ష్యంగా చేసుకుని బలోపేతం చేయడం జరిగింది. ఈ ద్వంద్వ విధానం ఈ వ్యవస్థ మూల సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది: చట్టబద్ధమైన సంస్థల పట్ల మృదువైన నియంత్రణ, చట్టవిరుద్ధమైన ఆపరేటర్లపై కఠినమైన చర్యలు.అమలు పరచడంతో పాటు, ఈ విధానం గేమింగ్ వ్యవస్థ బాధ్యతాయుతంగా ఎదిగేందుకు అవసరమైన పరిస్థితులను కూడా కల్పిస్తుంది. స్పష్టమైన నియంత్రణ మార్గాలు ఉండటం వల్ల, చట్టబద్ధమైన గేమ్ డెవలప్‌మెంట్, పోటీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవల రంగంలో పెట్టుబడులు పెరుగుతాయి.ఈ-స్పోర్ట్స్ గుర్తింపు పొందడం వల్ల క్రమబద్ధమైన పోటీలు మరియు వృత్తిపరమైన భాగస్వామ్యం సాధ్యమవుతుంది. అదేవిధంగా, నియంత్రిత విభాగాలు గేమ్ డెవలప్‌మెంట్, నిబంధనల అమలు, సైబర్ సెక్యూరిటీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాలలో కొత్త ఉద్యోగ అవకాశాలకు తోడ్పడతాయి. PROGA ద్వారా వచ్చిన ఈ మార్పు, వేరువేరుగా ఉన్న స్పందనల నుంచి ఒక ఖచ్చితమైన పాలనా విధానం వైపు అడుగులు వేయడాన్ని సూచిస్తుంది. నివారణాత్మక వర్గీకరణ, చట్టబద్ధమైన గుర్తింపు, జవాబుదారీతనంతో కూడిన నమోదు వంటి అంశాలను కలపడం ద్వారా, ఈ విధానం ఒక స్థిరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇది ప్రజా ప్రయోజనాలను కాపాడుతూనే, ఆవిష్కరణలు బాధ్యతాయుతంగా వృద్ధి చెందడానికి తోడ్పడుతుంది.

# ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?

**- ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు**

**- లెబనాన్ విషయంలో అస్పష్టత**





ఇస్లామాబాద్ : అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి. ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు ‘అల్‌జజీర’ వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది. ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీక రించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు.

## పార్టీ పెట్టే డబ్బులు కవితకు ఎక్కడినుంచి వచ్చాయి?

**కేసీఆర్ కుటుంబం ముందు ఆస్తి తగాదాలు పరిష్కరించుకోవాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి/ధర్మారం, ఏప్రిల్ 29:(వార్తా ప్రభ ప్రతినిధి)::**రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అక్రమంగా సంపాదించిన ఆస్తుల పంచాయితీ పరిష్కరించుకున్న తర్వాత ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.అలాగే నంది మేడారం, చామన్ పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిగిపోవాలి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని హరీష్ రావు తో పాటు కొత్తగా పార్టీలో చేరిన జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం ముందు ఆస్తుల పంచాయతీ పరిష్కరించుకున్న తర్వాత ప్రజా ప్రభుత్వంపై మాట్లాడాలని చేయాలని మంత్రి సూచించారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలని మంత్రి ప్రశ్నించారు. కేసీఆర్ కూతురు కవితకు పార్టీ పెట్టె అన్ని డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు.మక్కజొన్న రైతులకు మద్దతు కల్పించాలని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ. 2,400 మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మక్కజొన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని రైతులు మద్దతు ధర పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించి చేతులు దులుపుకుంటుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. గత ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద సేకరించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సీఐ ద్వారా వెంటనే సేకరించి యాసంగి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. రబీ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.చామనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇరిగేషన్ శాఖ ద్వారా సంప్రదింపులు జరిపి కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద బోరుబావి తవ్వించడంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు తోపాటు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వేతన ఒప్పందం కోసం హోరెత్తిన కార్మికుల నిరసన ర్యాలీ’

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి కర్మాగారంలో జరగబోవు 14వ వేతన ఒప్పందం మెరుగైన వైతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో కార్మికులుఐ టి సి ఏటీఎం చౌరస్తా సెంటర్ నుండి ఏడియం బ్లాక్ వరకు మెరుగైన వేతన ఒప్పందం సాధనే లక్ష్యంగా భారీ నిరసన ర్యాలీ చేపట్టారు 14 వ వేతన ఒప్పందం 22000 ప్యాకేజీ మరియు పూర్తి మెడికల్ అనే ప్రధాన డిమాండ్లతో కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బుధవారం ఉదయం 8:00 గంటలకు జనరల్ షిఫ్ట్ కార్మికులతో కలిసి ఏటీఎం సెంటర్ వద్ద ర్యాలీ ప్రారంభమై ఏడిఎం బ్లాక్ వరకు కార్మికులు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.కార్మికులు అందరూ ఏకతాటిపైకి వచ్చి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యారం పిచ్చి రెడ్డి. అధ్యక్షులు గొనె రామారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికుడికి న్యాయం జరగాలని, మెరుగైన వేతనం పొందడం కార్మికుల ప్రాథమిక హక్కు అని ఉద్ఘాటించారు. కార్మిక ఐక్యతే మన బలమని, వేతన ఒప్పందం డిమాండ్లు అయ్యే వరకు పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.ఈరోజు రేపటితో నేల పూర్తవుతుందని కొత్త జీతంతో ఏప్రిల్ నెల వేతనం చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు ఎటువంటి సమాచారం చెప్పకుండా యాజమాన్యం మరియు ఆర్ యు కార్మికుల్ని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు ధ్వజమెత్తారు అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యాజమాన్య అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేనేజ్‌మెంట్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కన్నతల్లిదండ్రులను వేది స్తున్న కొడుకు, కోడలు -ఆర్డీవోకు ఫిర్యాదు.

**జగిత్యాల ఎప్రిల్ 29:(వార్తా ప్రభ ప్రతినిధి):**జగిత్యాల పట్టణం వాణీ నగర్ కు చెందిన బట్టు శంకర్ (78)అనసూయ( 74)అనే వృద్ధ తల్లి దండ్రులను అనారోగ్యంతో భాద పడుతున్నప్పటికి , పోషించని కనికరం లేని కొడుకు హరీష్, కోడలు జయలు ఇంట్లోంచి వెళ్లి పోవాలని తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదుకు ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో వృద్ధ తల్లి బట్టు అనసూయ విలేకరులకు తన గోడు వినిపిస్తు రోధించారు.తాము కష్టార్జితంగా సంపాదించుకున్న ఆస్తులను అనుభవిస్తున్న కొడుకు హరీష్, కోడలు జయలు అస్తమా, షుగర్ రోగాలతో భాదపడుతున్న తండ్రి శంకర్ ను, తల్లి నైన మమ్మల్ని వైద్య ఖర్చులు పెట్టక, ఇల్లును అమ్ముకుంటానని మమ్మల్ని వెళ్లి పోవాలని తీవ్ర వేధింపుల, హింసలకు గురించేస్తున్న కొడుకు, కోడలుపై చర్యలు తీసుకోవాలని, మా ఇంటిని, ముంబయి లో మేము కట్టు కున్న ఇల్లు ను మా పేరిట మార్పించాలని, వేధింపులకు గురి చేస్తున్న కొడుకు, కోడలును ఇంట్లోంచి వెళ్లగొట్టి మా స్వాధీనం చేయించాలని కొడుకు, కోడలు పై ఆర్డీవో కు ఫిర్యాదు చేశామని, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని ఆవేదన వ్యక్తం చేసింది.

# తారకరామ వాకర్స్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ..



**గుడివాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో తారకరామ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కెనరా బ్యాంకు వద్ద బాటసారులకు, ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 204 జిల్లా గవర్నర్ ఎలక్ట్ మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతగా తమ్మినేని రామమోహనరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గరికపాటి సాంబశివరావు ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, దండమూడి సీతారామస్వామి, సయ్యద్ మహబూబ్ అలీ, మెరుగుమాల బ్రహ్మయ్య, తమ్మినేని రామమోహనరావు, కోన రామారావులతో పాటు తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, వీరమాచినేని శైలజ, చల్లా ఈశ్వరి పాల్గొన్నారు.

# మానవత్వం చూపుతున్న 'మానవత' సేవా సంస్థ



**కలిదిండి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మానవతా శాఖ నెలవారి సమావేశము కలిదిండి మార్కెట్ యార్డ్ నందు నూకల శ్యామల గుప్తా అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కుమారి గుర్రం రష్మిక కు ఇంటర్ ఫస్టియర్ నందు 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థినికి కలిదిండి మానవతా శాఖ పదివేల రూపాయలు పై చదువులు నిమిత్తం ఆర్థిక సహాయము అందించడం జరిగినది. అలాగే గురువాయిపాలెం గ్రామానికి చెందిన కలిదిండి పద్మ వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు మానవత శాఖ.. ఆర్థిక సహాయం అందించటము జరిగినది ఈ కార్యక్రమంలో చైర్మన్ పేకేటి వివేకానంద గురుస్వామి, కన్వీనర్ గోదావరి సత్యనారాయణ, గౌరవ డైరెక్టర్ రత్నారావు, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు సమావేశమునకు హాజరైనారు.

# సాహితి వేత్త 'డిఆర్‌బి'కి విశ్వదాత పురస్కార ప్రధానం



**గుడివాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** తామర మండలం ఎల్లకురు గ్రామం లో విశ్వదాత కల్చర్ ఫౌండేషన్ ప్రతి యేట మాదిరిగా నిర్వహించే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వదాత అవార్డులను 2026 ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరావు పంతులు అందించిన సేవలో ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు అనంతరం ఫౌండేషన్ ఎంపిక చేసిన వివిధ రంగాల ప్రముఖులకు విశ్వదాత అవార్డులను బహుకరించారు. ఈ క్రమంలో ప్రముఖ సాహితీవేత్త కవి బయోగ్రఫీ రచయిత తెలుగు భాషా వికాస్ సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్ తదితరులను దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రం మెడల్‌ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కాశీనాధుని నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), మానవతానేత ముదిగొండ శాస్త్రి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై దష్టి....



**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పారిశుధ్యంపై దష్టి సారిస్తే...పరిసరాల పరిశుభ్రతతో పాటు ఎలాంటి వ్యాధులు ప్రజల దరికి చేరవని డీడీఓ సునీత శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శేషాద్రిరావు ఇంజినీరింగ్ కళాశాల సమీప ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఆమెతో పాటు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పరిశీలించారు. గ్రామాలలో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజలకు పరిశుభ్రమైన వాతావం-ణం కల్పించేందుకు అధికారులు కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త తొలగిస్తూ గ్రామ పరిసరాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్మికులు చేపడుతున్న చెత్త తొలగింపు, శుభ్రత పనులను వేగవంతం చేసి, ఎటువంటి చెత్త నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం చిత్రం గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న తడి, పొడి చెత్త వేరు చేయడం, నిల్వ, ప్రాసెసింగ్ విధానాలను పరిశీలించారు. షెడ్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, గ్రామ స్థాయిలో చెత్త సేకరణను క్రమబద్ధీకరించి శానిటేషన్ మెరుగుపర్చాలని సూచించారు. ఈ పరిశీలనలో డిప్యూటీ జి.ఎస్.ఎస్.అంజనాదేవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా సుందరేశ్వర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

- పాంచాహానిక దీక్షలో పాల్గొన్న 54 మంది పుణ్య దంపతులు
- స్వామివారిని దర్శించుకున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ హారికా రాము
- ఫలించిన శ్రీ శబరి ధర్మ శాస్త్ర సేవాసమితి సమిష్టి కృషి





**పెడన,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా పెడన మండలం నేలకొండపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య బుధవారం వైభవంగా జరిగింది. "పాంచహ్నిక దీక్ష" లో భాగంగా ఐదవ రోజు 54 మంది పుణ్యదంపతులు పూజలో పాల్గొన్నారు. శైవాగమ కోవిదులు శతాధిక ప్రతిష్ఠాచార్యులు బ్రహ్మశ్రీ గూడూరు రామకృష్ణ శర్మ శైవాగమ పండితుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.18 నిమిషాలకు సుందరేశ్వర అయ్యప్ప స్వామి వారితోపాటు పరివారదేవతలు జీవద్వజం ప్రతిష్ట నిర్వహించారు .వేదస్వస్తి నిఘ్నేశ్వర పూజ పుణ్యహవాచన పంచగవ్య ప్రాసన మార్జనలు సీతపూజ గర్తన్యాసం రత్నన్యాస సుముహూర్తమునకు యంత్రస్థాపనలు బింబ స్థాపనలు మహాపూర్ణాహుతి కుంభాభిషేకము గోదృష్టి ప్రధమ దర్శనము స్వామివారిశాంతి కళ్యాణ మహోత్సవము అవభృదం మహదాశీర్వచనము పండిత సత్కారము జరిగింది. ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్త విధానంలో దివ్య కళ్యాణ మహోత్సవం (కళ్యాణోత్సవం) దంపతులచే ఘనంగా నిర్వహించబడినది. ఈ సందర్భంగా 15 వేల మందికి మహా అన్నదాన ప్రసాద వితరణ జరిగినది. ఏకశిలా పదినెట్టాంపడి తొలి మహాపడి పూజ బ్రహ్మశ్రీ ఏ కె సుధీర్ నంబూద్రి శబరిమల మున్ మేల్ శాంతిచే జరిగింది.అనంతరం యన్. బాలాజీ స్వామి చే భజన కార్యక్రమం జారిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికా రాము ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు పెనుమల్లి మాజీ సర్పంచ్ లు గరికపాటి రామా నాయుడు గుడిసేవ శ్రీనివాసరావు ఊసా అనిల్ పలువురు ప్రముఖులుస్వామి వారిని దర్శించుకున్నారు.

# గ్రంథాలయాలు - విజ్ఞాన భాండాగారాలు

-రెండోరోజు విద్యార్థులకు ఇంగ్లీషు యాక్టివిటీ నందు..





**గుడివాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** గుడివాడ మం॥ చౌటుపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం తరగతులు గ్రామ పెద్దలు, అట్లూరి నాగేంద్రప్రసాద్, అట్లూరి లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. అందరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని, సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, పుస్తకాలు మనుషుల జీవితాలకు వెలుగునిచ్చే దీపాలు అని, అనుకున్న లక్ష్యాన్ని సాధించి, ప్రస్తుతము ఉన్నస్థితి నుంచి, భవిష్యత్తులో గొప్ప ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకుడు జీ రత్నచంద్ర, స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు.. :** ది 29/4/2026 బుధవారం రోజున శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు వేసవి శిక్షణ శిబిరం రెండవ రోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రైవేటు ఉద్యోగి అట్లూరి తిరుమల రావు, రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగి గుర్రం వెంకటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు కథలు చెప్పటం, శతక పద్యాలు నేర్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి శాంతి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పెడనలో కాగిత వెంకటరావు వర్ధంతి...

- నివాళులు అర్పించిన నేతలు



**పెడన,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ కాగిత వెంకట్రావు అని పలువురు ఆయన సేవలను కొనియాడారు బుధవారం స్వర్గీయ కాగిత వెంకట్రావు 5 వ వర్ధంతి సందర్భంగా పెడన శాసన సభ్యుల వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా కాగిత చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శంకర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ తేలప్రోలు వారిచే ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయాల కోసం కృషి చేస్తానని, స్వర్గీయ కాగిత వెంకట్రావు నిరంతరం పేదల సంక్షేమం కోసం పరితపించేవారని ఆయన అడుగుజాడలలో నడవడమే నా లక్ష్యమని అన్నారు దశాబ్దాలుగా పెడన నియోజకవర్గ ప్రజలు స్వర్గీయ కాగిత వెంకటరావు కుటుంబాన్ని ఆదరిస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ వైద్య శిబిరంలో మొత్తం 116 మందిని పరీక్షించగా 20మందికి ఆపరేషన్స్ అవసరం ఉందని 61 మందికి కళ్లజోళ్లు అవసరం ఉందని వైద్యులు అనూష పేర్కొన్నారు 61 మందికి కళ్లజోళ్లు కాగిత కృష్ణప్రసాద్ అందజేస్తారని ఈ వైద్యశిబిరాన్ని పర్యవేక్షించిన అనిల్ తెలిపారు బొడ్డు వేణుగోపాల్ రావు గూడూరు మండల పార్టీ అధ్యక్షులు గోపు నాగబాబు టౌన్ పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు గూడూరు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీను శీరం ప్రసాద్ పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయ నూతన ప్రాంగణ భూమి పూజ మహోత్సవం







**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని సిద్ధార్థ విద్యాలయ పాఠశాల యొక్క నూతన భవన నిర్మాణం కొరకు బుధవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు, బాపులపాడు సాయిబాబా గుడి సమీపములోని ప్రాంగణము నందు ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథులుగా యార్లగడ్డ సతీష్ ,వీరమాచినేని సత్యప్రసాద్, సుంకర సుభాష్ చంద్రబోస్ , మారుబోయిన కోటేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి ,దయాల రాజేశ్వరరావు , వేములపల్లి శ్రీనివాసరావు, అట్లూరి శ్రీనివాసరావు, గుత్తా శ్రీనివాసరావు, దుట్టా శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు, హనుమాన్ జంక్షన్ చుట్టు ప్రక్కల గ్రామాలనుండి పలువురు ప్రముఖులు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సిద్ధార్థ విద్యాలయ ఎంతో ఉత్తమమైనటువంటి విద్యార్థులను హనుమాన్ జంక్షన్ నుండి తీర్చిదిద్దాలని అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోనేరు సురేష్ బాబు, కోనేరు విజయలక్ష్మి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్ని విద్యా ప్రమాణాలను విద్యార్థులకు అందించే విధంగా నూతన భవన నిర్మాణం జరుగుతుందని రాబోయే కాలంలో ఉన్నతమైన ప్రమాణాలు మరింతగా విద్యార్థులలో పెంపొందిస్తామని తెలియజేశారు, సిద్ధార్థ విద్యాలయ ప్రిన్సిపాల్ వీరమాచినేని ధనలక్ష్మి, స్టాఫ్ ఆహుతులకు ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రధాన రహదారులు వెంబడి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగింపు ఎంపీడీవో హరికృష్ణ




**కిర్లంపూడి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం. రాజుపాలెం జగపతినగరం సోమవరం బూరుగుపూడి కృష్ణవరం ప్రధాన రహదారులు వెంబడి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించడం జరిగిందని కిర్లంపూడి ఎంపీడీవో హరికృష్ణ తెలియజేశారు. స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారులు అన్నీ శుభ్రం చేయడం జరిగింది అన్నారు రాజుపాలెం గ్రామంలో ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాజుపాలెం సెక్రటరీ రవికుమార్ ముక్కోలు సెక్రెటరీ కృష్ణస్వామి అధికారులుప్రజలు పాల్గొన్నారు.

# జి.కొండూరులో స్వచ్ఛ పథం ప్రారంభం

-లింక్ రోడ్లు రెండు వైపులా చెత్తను తొలగింపు







**జి.కొండూరు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఈశ్వరి ఆధ్వర్యం లో, డిప్యూటీ ఎంపీడీవో కృప కుమార్ పర్యవేక్షణలో ' స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు మండలం కేంద్రం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు వెంబడి రెండు వైపు లా ఉన్న చెత్తాచెదాన్ని పారిశుధ్య కార్మికుల చేత తొలగించి శుభ్రపరిచారు. ప్రతి బుధవారం ఈ స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవ లింగేశ్వరరావు, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేదవ్యాస్



**పెడన,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** టీడీపీ జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన బూరగడ్డ వేద వ్యాస్ బుధవారం ప్రమాణ స్వీకారం చేసారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్రకార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన బాధ్యతలు తీసుకున్నారు.పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరిచేత ప్రమాణం చేయించారు. గతంలో వ్యాస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వ్యవహారించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి జాతీయ కమిటీ లోకి తీసుకున్నారు.

# పెండ్లికుమారిడిగా శ్రీ వేణుగోపాలుడు



**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారిని పెండ్లికుమారుడిని చేశారు. స్వామివారికి ఈ సందర్భంగా విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వేద పండితులు డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ అర్చక బందం నిర్వహించారు. ఈ ఉత్సవాలు ఆలయ వంశపారంపర్య చైర్మన్ వల్లభనేని సీతారాం ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులెల్లరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మహిళల ఆర్థిక స్వాలంభనకు స్వయం ఉపాధి కీలకం....

● మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలన్నదే లక్ష్యం. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మహిళల ఆర్థిక స్వాలంభన సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు కీలక పాత్ర వహిస్తాయని ప్రతి మహిళలను పారిశ్రామిక వేత్తగా తిర్చిదిద్ది ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అధికారులు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంభనకు స్వయం ఉపాధి కీలకమవుతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళాలకు చేతి వృత్తి పై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రివర్యుల ఆలోచన విధానలకు అనుగుణంగా రూరల్ ఇన్నోవేషన్స్ ఇంక్యూబేషన్ స్కిల్లింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (రైజ్) కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలపై శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో అడుగులు వేసి వినూత్నంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రూపొందించిన ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా రైజ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, ఐడియా డెస్క్, స్కిల్లింగ్ డెస్క్, ప్లేస్‌మెంట్ డెస్క్, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వాటిని మహిళలు స్వదినియోగం చేసుకుని విజయం వైపు అడుగులు పడేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహిళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గాలుగా మార్చుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యనిట్లు ప్రారంభించేందుకు కృషి చేయాలని చూచించారు. ఇగ్నైట్ సెల్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు వై. హరిత తయారు చేసిన హ్యాండ్ మేడ్ బ్యాంగిల్స్, హెయిర్ యాక్సెసరీస్, హన్సిత తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, కప్ కేక్స్, కె. వెంకటేశ్వరమ్మ తయారు చేసిన పేపర్ బ్యాగ్స్, హ్యాండ్ మేడ్ ఎంబ్రాయిడరీ, షీలా తయారు చేసిన అర్గానిక్ హెయిర్ ఆయిల్, సుధా పచ్చళ్ళు అంజలి బ్యాంగిల్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూజివీడు ఏరియా ఆసుపత్రిలో న్యాయవాది పరిషద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల వితరణ



**నూజివీడు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం న్యాయవాది పరిషద్ నూజివీడు శాఖ ఆధ్వర్యంలో రోగులకు మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా న్యాయవాది పరిషద్ అధ్యక్షుడు వై. హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా న్యాయవాదులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషద్ నూజివీడు 1స్త ఏడీజె కోర్టు విభాగం అధ్యక్షుడు రామినేని రామకృష్ణ, జనరల్ సెక్రటరీ చింతా తేజా చంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం. నరసింహారావు, జె. నరేశ్, సభ్యుడు మదుపల్లి మధురవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాది పరిషద్ సభ్యులు తమ వంతు సహాయంగా రోగుల వద్దకు వెళ్లి నేరుగా మజ్జిగ, పండ్లను అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది, రోగుల బంధువులు కొనియాడారు.

# బట్టీలలో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికుల పట్ల అప్రమత్తంగా ఉండాలి-సీఐ కిషోర్ బాబు

–మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు





**జి.కొండూరు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** బట్టీలలో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మైలవరం సీఐ కె.కిషోర్ బాబు అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామశివారు సుధాకర్ బట్టిలో బుధవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బట్టీల యజమాను లు,ఇతర రాష్ట్రాల కార్మికులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా సిఐ కిషోర్ బాబు మాట్లాడుతూ సదరు బట్టిలలో పని చేయడానికి ఎక్కువగా ఒడిస్సా, చత్తీస్గడ్ ,బీహార్ ఇంకా వేరే ప్రాంతాల నుండి కూలీలు ఇక్కడికి వచ్చి పని చేస్తుంటారనీ, వారిలో కొంత మంది యువకులు గంజాయి తీసుకోని వచ్చి ఇక్కడ సేవించడం, లేక ఈ ప్రాంత చుట్టు పక్కల గ్రామాలలో ఉండే యువతకి అమ్మడం వంటివి చూస్తున్నారని వెల్లడించారు.ఆ విధంగా చేస్తే సదరు వ్యక్తుల పై మరియు బట్టిల యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు.డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కార్యక్రమంలో భాగంగా అనుమానిత వ్యక్తులకు డ్రగ్స్ టెస్టులు చేయడం, వారు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు నిర్ధారణ అయిన తర్వాత, సప్లయర్లను గుర్తించడం,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైనర్ లతో వాహనాలు నడిపించడం వంటివి చేయరాదని సదరు బట్టిల యజమానులకి సూచించారు.ఎస్ఐ కె.సతీష్ కుమార్ మాట్లాడు తూ రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఫోక్సో చట్టం, మహిళల భద్రతను గురించి ప్రసంగించారు. మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా అటువంటి వారిపై చట్టపరంగా తీసుకునే చర్య లు గురించి తదితర అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లకు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయండి.....

● ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శకంగా అమలు చేయండి.. ● నిబంధనలు ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఇసుక సరఫరాను మరింత సులభతరం చేసేందుకు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్‌లకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శంగా అమలు చేయడంతో పాటు నిబంధనలను ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరా అమలుపై బుధవారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక, పట్టా భూముల్లో ఇసుక తొలగింపుకు, కొత్త రీచ్‌లకు సంబంధించి అనుమతుల ప్రక్రియ, ఇసుక అక్రమ రవాణా జరగకుండా తీసుకుంటున్న చర్యల పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా పరిధిలో తొమ్మిది రీచ్‌ల ద్వారా ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కృష్ణా, మున్నేరు పరిధిలో జగ్గయ్యపేట మండలంలో రెండు చందర్లపాడు మండలంలో రెండు, కంచికచెర్ల మండలంలో 3 కొత్త రీచ్‌లకు సంబంధించిన టెండర్లు ఖరారు కాలేదని తిరిగి టెండర్లు పిలిచే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుక తొలగింపునకు రైతులకు అనుమతి ఇచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీసు శాఖ సహకారంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని.. అక్రమ రవాణాకు పాల్పాడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇసుక విధానం అమలుకు సంబంధించి ఐవీఆరఎస్ ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో మైన్స్ డీడీ శ్రీనివాస్ కుమార్, ఏడీ కె. వీరస్వామి, డిపివో లావణ్య కుమారి, డిటిసి ఎం పురేంద్ర, కెసి డివిజన్ ఇఇ రవి కిరణ్, నందిగామ ఆర్‌డివో కె. పొసిబాబు సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

● జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్ళిన - జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య



**మార్కాపురం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మార్కాపురం జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య మంగళవారం నాడు ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక ని కలిసి ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం అప్డేషన్, సీనియార్టీ లిస్ట్ సవరణ చేయమని కోరడమైనది. గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలకు చెందిన ఉపాధ్యాయుల పలు సమస్యలను మేడం దృష్టికి తీసుకువెళ్ళగా కార్యాలయ సిబ్బందితో వెంటనే చేయించడం జరిగినది. ఇటీవల జరిగిన 10వ తరగతి స్పాట్ వాల్యూ షన్ సమర్థవంతంగా నిర్వహించినందుకు మేడమ్ కి ప్రత్యేక ధన్యవాదాలను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున తెలియజేయడం జరిగింది.

# బంటుమిల్లి లో కాగిత వెంకట్రావు ఐదవ వర్ధంతి కార్యక్రమం....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మండల పరిధిలోని బంటుమిల్లి నాగేశ్వరరావు పేటలో బుధవారం మాజీ టీటీడీ చైర్మన్ చీఫ్ విప్ మరియు మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు 5వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పాల్గొని తన తండ్రి కాగిత వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తన తండ్రి కాగిత వెంకట్రావు చేసిన సేవలను, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు పేట హీరో షోరూం వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని, బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఆదత్యరాంకు వి. జి. ఎనల్ అవార్డు!






**హైదరాబాద్,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ గజల్ గాయకుడు ఆదిత్యరాంకు విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ నేషనల్ లెజెండరీ సింగర్ అవార్డను టి. డి. పి జాతీయ ఉపాధ్యక్షులు టి. డి. జనార్ధన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టి. డి. జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు భాషకు ఎన్టీఆర్ చేసిన సేవలు అపూర్వమని, ఎన్టీఆర్ లలితకళా ప్రాంగణంలో ప్రారంభమైన విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అయిదవ వార్షికోత్సవం జరుపుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టమని టి. డి. పి. జాతీయ ఉపాధ్యక్షులు, ఎన్టీ ఆర్ లిటరేజర్ గ్లోబెల్ కమిటీ చైర్మన్ టి. డి. జనార్ధన్ పేర్కొన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖకవి డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన మమమభప విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అయిదవ వార్షికోత్సవంలో టి. డి. జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని సందెశమిచ్చారు.అరబ్ పర్షియన్ భాషల్లో పేరుపొందిన గజల్ ప్రక్రియకు తెలుగులో డా. పి. విజయలక్ష్మి పండిట్, కళాలత్న డా. బిక్కి కృష్ణ లు విస్తృత ప్రచారం కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్.. తెలుగు విశ్వవిద్యాలయం, మహిళా విశ్వ విద్యాలయాలు స్థాపించడంత పాటు ట్యాంక్ బండ్ పై కవుల విగ్రహాలు ఏర్పాటు చేసి తెలుగు భాషాసంస్కృతులకు విశ్వవ్యాప్త కీర్తిని తెచ్చారన్నారు. ఆయన బాటలో నడిచిన చంద్రబాబు నాయుడుగారు హైటెక్ సిటీ నిర్మాతగా, ఐ. టి. రంగానికి ఒక దశ, దిశలను నిర్దేశించిన దార్శనిక నేత అన్నారు. తెలుగు భాషను, గజల్ కవులను కళాకారులను ప్రోత్సహించడానికి తామెపుడూ సిద్ధమేననీ టి. డి. జనార్ధన్ తెలిపారు. ఈ వార్షికోత్సవంలో డా. పి. విజయలక్ష్మి పండిట్ రాసిన"మార్మిక"గజల్ సంపుటిని, హిందీ తెలుగు క్యాసెట్లను టి. డి. జనార్ధన్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ గజల్ గాయకుడు ఆదిత్యరాంకు వి. జి. ఎఫ్. జాతీయ గజల్ గాయక లెజెండరీ పురస్కారం ప్రదానం చేశారు. ఈ వార్షికోత్సవంలో పాల్గొన వందమంది గజల్ రచయితలు, గాయకులు, గజల్ పుస్తకాలకు వి.జి. ఎఫ్. జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ మహోత్సవంలో ఇన్ కం టాక్స్ విశ్రాంత ఛీఫ్ కమీషనర్ యం. నరసింహప్ప, హైదరాబాద్ ఇంకంటాక్స్ కమీషనర్ జీవన్ లాల్ లవాడియా, తెలుగువన్ యం. డి. కంఠంనేని రవిశంకర్, రాష్ట్ర మైన్ మాజీ డైరెక్టర్ డా. వి. డి. రాజగోపాల్, డా. ప్రతాప్ రెడ్డి, డా. రాధా కుసుమ,సినీ సంగీతదర్శకులు శ్రీధర్, ఖుద్దూస్, బాలాజీ, గజల్ గాయని డా. స్వరూపరాణి, ఆర్ వి. వి. ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన గజల్ ముషాయి పలువురిని ఆకర్షించింది.

# మత స్వేచ్ఛకు విఘాతం కలిగించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలి

● కాకినాడలో క్రైస్తవుల శాంతి ర్యాలీ ● యానాం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణా రావు సంఘీభావం





**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మత స్వేచ్ఛకు విఘాతం కలిగించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ కాకినాడ డిస్ట్రిక్ట్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ భానుగుడి సెంటర్ నుండి కలెక్టరు కార్యాలయం వరకు వేలాది మంది క్రైస్తవులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాకినాడ పాస్టర్సు అసోసియేషన్ అధ్యక్షుడు దొమ్మేటి సాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉన్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేసి దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛ కల్పించాలని ఆయన అన్నారు.ఈ ర్యాలీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తమ విన్నపానికి సూచన ప్రాయంగా వెల్లడించడం మాత్రమేనని, తదనంతరం దీనిపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. రెవ.జోషఫ్ బెన్నీ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల హక్కులకు భంగం కలిగించే రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండు చేశారు.ఈ ర్యాలీలో పాండిచ్చేరి మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ క్రైస్తవులు పోరాడే న్యాయపోరాటానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ ర్యాలీ అనంతరం క్రైస్తవ సంఘాల నాయకులు జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ ర్యాలీలో రెవ.విక్టర్ సామ్యూల్, జాషువా గిరి, ఎంఎస్.విలియమ్స్,రెవ.పరిమి ఇస్సాకు,మిస్సా విజయ్ కుమార్,సాధనాల రాజాజీ,క్రిష్టాఫర్, శీరం ఐజాక్ , విక్టర్ శామ్యూల్ , సురేంద్ర , సోనీఉడ్ , జార్జి శ్రీమంతుల, ఎం.స్టీఫెన్ ఆనంద్ , కె.జాన్ వెస్లీ , కాకినాడ జిల్లా లోగల 21మండలాల నుండి సుమారు 7వేల మంది పైగా క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవ సంఘాల సభ్యులు తదితర నాయకులు

# ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు: ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, అక్రమాలపై మంత్రి నాదెండ్ల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంధన బంకుల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. కొన్ని బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ 'నో స్టాక్' బోర్డులు పెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంధన లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న 'రేషన్ పద్ధతి'ని కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా ఆక్వా, వరి రైతులకు వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188